Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రెయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 259 విశాఖపట్నం, 31 జూలై 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 'పెన్షన్ జాప్యం'పై సుప్రీం ఆగ్రహం.. కేంద్రానికి రూ.2లక్షల జరిమానా



దిల్లీ: భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోక పోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని మండి పడింది. ఈ క్రమంలో కేంద్రానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయ స్థానం.. నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశిం చింది. లేదంటే పెన్షన్ పెంపు పై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది.

పదవీవిరమణ పొందిన అధికారుల పింఛనుకు సంబంధించి నెలకొన్న సమస్యలపై దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. ఈ క్రమంలో ఏళ్లతరబడి ప్రభుత్వం ఓ

(మిగతా 2లో)

## గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు కనిపించకూడదు: సీఎం చంద్రబాబు



అమరావతి: గిరిజన సంక్షేమశాఖపై సచివా లయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపిం చకూడదని అధికారులను ఆదేశించారు. గిరిజన మహిళల సౌకర్యం కోసం గర్భిణీ వసతి గృహాలు, ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలను యాక్టివేట్ చేయాలని సూచించారు.

గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజనుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని మండిపడ్డారు. అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఫీడర్ అంబులెన్స్ లను తిరిగి ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం

(మిగతా 2లో)

## వయనాడ్ విలయం..
### కొండచరియల బీభత్సంలో 107కి చేరిన మృతులు



వయనాడ్: పశ్చిమ కనుమల నడుమ ఆహ్లాదంగా ఉండే కేరళ లోని వయనాడ్ జిల్లా.. ఇప్పుడు ప్రకృతి ప్రకోపంతో అతలాకుతలమైంది. భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. ఎన్నో ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో పదుల సంఖ్యలో ప్రాణాలు ఆ శిథిలాల కింద అసువులుబాశాయి. వయనాడ్ జిల్లా లోని మెప్పాడి, ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఈ ఘోర విపత్తులో ఇప్పటివరకు 107 మంది మృతిచెందినట్లు రాష్ట్ర రెవెన్యూ కార్యాలయం వెల్లడించింది.

**సహాయక శిబిరంపైనా బండరాళ్లు..**

తొలుత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంతమంది బాధితులను సమీపంలోని చురల్‌మల స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. అయితే ప్రమాదవశాత్తూ తెల్లవారుజామున 4 గంటలకు ఈ స్కూల్ సమీపంలో మరోసారి కొండచరియలు పడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కొట్టుకుపోయాయి.

**ఎడతెరిపిలేని వర్షం..**

కొండచరియల పడటంతో వందల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. చురల్‌మలలో కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. వీరిని కాపాడేందుకు

(మిగతా 2లో)

## రాష్ట్రం పేరు ప్రస్తావించకుంటే నిధులు ఇవ్వనట్లా..? నిర్మల



దిల్లీ: బడ్జెట్ ప్రసంగంలో ఏదైనా రాష్ట్రం పేరు ప్రస్తావించనంత మాత్రాన ఆ రాష్ట్రానికి కేటాయింపులు జరపనట్లు కాదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఏ రంగానికి తక్కువ కేటాయింపులు చేయలేదన్నారు. బడ్జెట్‌పై లోక్‌సభలో సమాధానమిచ్చిన ఆమె.. రెండు రాష్ట్రాలకే అధిక కేటాయింపులు చేశామనడం సరికాదన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని.. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కొవిడ్ మహమ్మారి అనంతర ప్రభావాలను అధిగమించామని చెప్పారు.

గతంలో యూపీఏ పాలనలో రాష్ట్రాలకు కేటాయింపులను ప్రస్తావించిన నిర్మలా సీతారామన్.. విపక్షాల విమర్శలకు దీటుగా స్పందించారు. "2009-10బడ్జెట్‌లో బిహార్, యూపీకి అధికంగా నిధులు కేటాయించారు. నాటి బడ్జెట్‌లో 26 రాష్ట్రాల ఊసేలేదు. 2010-11లో 19రాష్ట్రాలు, 2011-12లో 15రాష్ట్రాలు, 2013-14లో 10రాష్ట్రాలను బడ్జెట్‌లో విస్మరించారు. నాడు రాష్ట్రాలను విస్మరించి ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారు" అని చురకలంటించారు. జమ్మూ కశ్మీర్‌కు రూ.17వేల కోట్ల ఆర్థిక సహాయం చేశామని.. అక్కడి పోలీసు శాఖకే రూ.12వేల కోట్లు కేటాయించామన్నారు.

"వరుసగా మూడోసారి ఎన్డీయేకు అధికారం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు. ప్రధాని మోదీపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచి అధికారం ఇచ్చారు. స్థిరత్వం,

(మిగతా 2లో)

## పెద్దజాలారిపేటలో జీవీఎంసీ కమిషనర్ పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో గల 3వ జోన్ 19 వార్డు నందు పెద్ద జాలారిపేట, బీచ్, ఎం.ఎస్.ఎఫ్-3 ప్రాంతాలను జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ ఆ వార్డు కార్పొరేటర్ నొల్లి నూకరత్నం తో కలిసి మంగళవారం పర్యటించారు.

ఈ పర్యటనలో పెద్ద జాలారిపేట నివాసిత ప్రాంత వీధులు, బస్ డిపో, బీచ్, స్మశాన వాటిక ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నొల్లి నూకరత్నం మాట్లాడుతూ పెదజాలారిపేట లో వీధులు, రోడ్లు జీవీఎంసీ పారిశుద్ధ సిబ్బంది నిత్యం శుభ్రపరుస్తున్నారని, పలు చోట్ల కాలువలలో, బీచ్ లలో వ్యర్థాలు పేరుకు పోతున్నాయని, పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్లు లో మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

అనంతరం కమిషనర్ ఆయా ప్రాంతాల్లో పలు కాలువలను, బీచ్ లను పరిశీలించి వ్యర్థాలు పేరుకు పోకుండా కాలువలలో గ్రిల్డ్ మెస్సులను ఏర్పాటు చేసేందుకు, పెదజాలారి పేట నుండి బీచ్ లో ప్రవేశానికి ఒక ప్రధాన గేటును ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని, పబ్లిక్/కమ్యూనిటీ టాయిలెట్లను పరిశీలించి అన్ని టాయిలెట్లు నిత్యం పరిశుభ్రంగా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని, బస్ డిపో రోడ్డు ఆవరణలో ఉపయోగంలో లేని విద్యుత్ స్తంభాలను అక్కడ నుండి తరలించేందుకు చర్యలు చేపట్టాలని డిఇఇ శ్రీనివాసరాజుకు ఆదేశించారు. బీచ్ లో బీచ్ క్లీనింగ్ మిషన్ పనితీరును గమనించి బీచ్ నందు ఇసుకలో ఎక్కడా వ్యర్థాలు లేకుండా విధి నిర్వహణ జరగాలని, స్మశాన వాటిక, వీధులు, రోడ్లు, కాలువలు నిత్యం పరిశుభ్ర పరిచే చర్యలు, బీచ్ లలో వ్యర్థాలు పడవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సహాయ వైద్యాధికారి

(మిగతా 2లో)

## కంచర్లకు సీనారె పురస్కారం ప్రదానం
### హాజరైన ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, బీజేపీ నేత జీవీఎల్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాజ సేవకు విశేష సేవలందిస్తున్న కంచర్ల అచ్యుతరావు కు సి నారె ఆత్మీయ పురస్కారం అందజేయడం హర్షణీయమని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జ్ఞాన పీఠ్ అవార్డు గ్రహీత డా. సి. నారాయణ రెడ్డి 94 వ జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆత్రేయ స్మారక కళా పీఠం ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డా. కంచర్ల అచ్యుత రావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ సాహిత్యం ద్వారా తెలుగు పాటకు జీవం పోషిన మహనీయులు ఆత్రేయ, సీనారె అని కొనియాడారు. ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు, మాజీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ విశ్వ వ్యాప్తంగా ఖ్యాతి గాంచిన గాయకులతో పాడించి ఆకట్టుకోవడం లో నిర్వాహకుల కృషిని అభినందించారు. పురస్కార గ్రహీత కంచర్ల మాట్లాడుతూ సినారె పేరిట అవార్డు అభించడం తన పూర్వ జన్మ సుకృతమన్నారు. కళల్ని, కళాకారుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానాన్నారు. పీఠం ప్రధాన కార్యదర్శి గంటి మురళీ అధ్యక్షన వహించిన కార్యక్రమంలో పైడా కృష్ణ ప్రసాద్, సూరపనేని విజయ్ కుమార్, గ్రంధి విష్ణు, ఉశిరికల చంద్ర శేఖర్, చెన్నా తిరుమలరావు, శోభన్ ప్రకాష్, ఎస్ఎస్-ఎస్ ఎస్ రాజు ఉమా మహేష్, వ్యాఖ్యాత లక్ష్మి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సీనారె విరాచిత గీతాలు. తొలుత నిర్వహించిన సంగీత విభావరిలో రాజేంద్ర ప్రసాద్, సౌజన్య పాడిన మనసు పాడింది సన్నాయి పాట, రమేష్ పట్నాయక్, ధరణి పాడిన మనసే జతగా మారిందిలే, జోగారావు, శిరీష పాడిన బుగ్గ గిల్లగానే సరిపోయిందా వంటి సినారె రాసిన గీతాలు ఆలపించి ప్రేక్షకుల్ని అలరించారు. జివి ఎల్ పాడిన ఎన్నాళ్ళో వేచిన ఉదయం గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున కంచర్ల అభిమానులు పాల్గొని వారిని సన్మానించుకున్నారు

## ప్రపంచస్థాయి యూనివర్సిటీగా ఏయూను తీర్చిదిద్దాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వరల్డ్ క్లాస్ యూనివర్సిటీగా ఏయూను తీర్చిదిద్దాలని రాష్ట్ర ఉన్నత విద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్ అన్నారు. మంగళవారం ఏయూను సందర్శించిన ఆయన పాలక మండలి సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు సమక్షంలో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా సౌరభ్ గౌర్ మాట్లాడుతూ నైపుణ్యాలను విద్యలో అంతర్భాగం చేయాలని సూచించారు. వర్సిటీలో ప్రతీ విభాగంలో ఇండస్ట్రీ ల్యాబ్స్‌ను స్థాపించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి రంగంలో పనిచేస్తున్న విభిన్న శాఖలు సమన్వయంతో కలసి పని చేయాలని తెలిపారు. ప్రవేశాల విధానం, ప్రక్రియ, వార్షిక కాలెండర్, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పన, విభాగాలు, ప్రాజెక్టులు, సిఈఓలు పనితీరును పరిశీలించడానికి వచ్చానన్నారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్య శాఖ మంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. దేశంలో తొలి 50 స్థానాలలో రాష్ట్ర విశ్వ విద్యాలయాలను తీసుకురావడానికి ప్రణాళికాయుతంగా పనిచేస్తామన్నారు. ఎంప్లాయిబులిటీ, స్కిల్లింగ్‌ను ఏయూలో పెంపొందించే దిశగా చర్చించామన్నారు. సమాజంలో యువతకు ఉన్న అవకశాలను యువతకు వివరించడం, స్కిల్లింగ్ కోర్సులు, విశాఖలో ఉన్న వివిధ ఇంక్యుబేషన్ కేంద్రాలను, ఎస్‌టిపిఐ తదితర సంస్థలతో పరిశోధకులను అనుసంధానం చేయాలని నిర్ణయించామన్నారు. ఏయూ ఒక మోడల్‌ను తయారు చేస్తే దీనిని రాష్ట్రంలో అన్ని విశ్వ విద్యాలయాలకు అమలు చేస్తామన్నారు.

విద్యార్థుల మానసిక ఆరోగ్యం, కౌన్సెలింగ్ నేడు ఎంతో అవసరమన్నారు. విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల వినియోగాన్ని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా వీటిలో భాగస్వాములైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా చూసుకుంటామని, అదే సమయంలో వారు తప్పుచేస్తే శిక్షించడానికి వెనుకాడమన్నారు. కార్యక్రమంలో ఉన్నత విద్య మండలి ఉపాధ్యక్షురాలు ఆచార్య పి.ఉమా మహేశ్వరి దేవి,ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్స్ జి.గిరిజా శంకర్, ఎం.వి.ఆర్ రాజు, కె.సీతామానిక్యం, పద్మశ్రీ, ఏఎంటిజెడ్, బయోవ్యాలీ, ఆ హబ్, నాస్కాం, మెరైన్, షిప్పింగ్ సిఓఈ, ఎస్‌డిఐ, ఏపి ఇన్నోవేషన్ సొసైటీ, ఎస్‌టిపిఐ, అవంతి స్కిల్ సెంటర్, ఐఐఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ తన పర్యటనలో భాగంగా ఉదయం ఏయూ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ సెంటర్‌లోని అవంతి స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ ప్రయోగశాలలు, నైపుణ్య శిక్షణ అందిస్తున్న

(మిగతా 2లో)

## రాజ్‌ఖర్సావాన్-బడబాంబో స్టేషన్ల మధ్య బాంబే మెయిల్‌కు ప్రమాదం
## పట్టాలు తప్పిన 18 బోగీలు



**జంషెడ్‌పూర్:** జార్ఖండ్‌లోని చక్రధర్‌పూర్ రైల్వే డివిజన్‌లో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు పెను రైలు ప్రమాదం సంభవించింది. 12810 ముంబై మెయిల్ హౌరా నుండి ముంబైకి ప్రయాణిస్తూ రాజ్‌ఖర్సావాన్-బడబాంబో స్టేషన్ మధ్య ప్రమాదానికి గురైంది. రైలులోని 18 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఇద్దరు ప్రయాణికులు మృతి చెందగా, 50 మంది ప్రయాణికులు గాయపడ్డారు.

రైల్వే బృందం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. చాలా మంది ప్రయాణికులను సమీపంలోని ఆస్పత్రుల్లో చేర్పించారు. చక్రధర్‌పూర్ రైల్వే డివిజన్‌కు చెందిన పలువురు సీనియర్ అధికారులు రిలీఫ్ రైలుతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదాన్ని చక్రధర్‌పూర్ డివిజన్ సీనియర్ డీసీఎం ఆదిత్య కుమార్ చౌదరి ధృవీకరించారు.

(మిగతా 2లో)

**అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం, 30 జూలై 2024 శుభ సందర్భంగా, ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ ఆన్‌లైన్ కవిత్వ సదస్సును నిర్వహించింది**



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2024, జూలై 30వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3:30 గంటలకు శీఘ్ర ఆన్‌లైన్ కవి సమ్మేళనం ఏర్పాటు చేయబడింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం నుంచి కె. వీ శర్మ, విశిష్ట అతిథిగా గుజరాత్ మహాత్మా గాంధీ సాహిత్య సేవా సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గులాబ్ చంద్ పటేల్ హాజరయ్యారు. విశిష్ట అతిథులకు శ్రీమతి లతా చౌహాన్‌చే సరస్వతి వందన స్వాగతం పలికారు. 512 మంది కవులు పాల్గొన్నారు వాట్సాప్ గ్రూప్‌లో డా. శైలేష్ వానియా శైల్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు , ఢిల్లీ, బీహార్ తదితర రాష్ట్రాలు ఐదు గంటలకు జాతీయ గీతాన్ని ఆలపించడంలో ఉత్సాహంగా పాల్గొని భారత్ మాతా కీ జై అనే నినాదంతో నీలేష్ రాథోడ్ నీల్ జీ వీడ్కోలు పలికారు.

# రైతు ఉత్పత్తిదారు సంఘాలకు తగిన ప్రోత్సాహం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రైతు ఉత్పత్తిదారు సంఘాల (ఎఫ్.పి.ఓ.-ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్)కు తగిన విధంగా ప్రోత్సాహం అందించాలని, ప్రొడక్ట్స్ కు సరైన మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర పథకాల తాలూక ఫలాలను రైతులకు చేరువయ్యేలా అధికారులు కృషి చేయాలని నిర్దేశించారు. స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఎఫ్.పి.ఓ. డిస్ట్రిక్ట్ లెవెల్ మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం ఉదయం ఆయన అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని వివిధ రైతు ఉత్పత్తిదారు సంఘాల ప్రతినిధులతో వివిధ అంశాలపై చర్చించారు. రైతులు పండించే పంటలు, వాటి మార్కెటింగ్ అవకాశాలు, స్టోరేజ్ పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారు సంఘాలకు అన్ని విధాలుగా సహకారం అందించాలని, వారికి ఆర్థిక ప్రయోజనాలు కలిగే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా.. అధిక లాభాలు పొందే విధంగా రైతు ఉత్పత్తిదారు సంఘాలు కృషి చేయాలన్నారు. ఎఫ్.పి.ఓ. విధానం వల్ల కలిగే దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలు, మార్కెటింగ్ అవకాశాల గురించి ఇతరులకు తెలియజేయాలని, మరింత మంది లబ్ధి పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారు సంఘాలకు అవసరమైన అనుమతులు, సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్, ఎల్డీఎం శ్రీనివాసరావు, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య శాఖల అధికారులు, డీఆర్డీఏ పీడీ, వివిధ రైతు ఉత్పత్తిదారు సంఘాలకు చెందిన ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| **పంచాంగం** | బుధవారం 31-07-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం, గ్రీష్మరుతువు<br>ఆషాఢ మాసం |
| తిథి | : బ. దశమి సా. 06.42 |
| నక్షత్రం | : కృత్తిక ప. 01.34 |
| వర్జ్యం | : తె. 05.01 ల 06.40 |

# అనాథ పిల్లలకు సహాయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ తగరపువలస లో అనాథ పిల్లలకు మంగళవారం ఓ స్వచ్ఛంద సంస్థ సహాయం చేసింది. చారిటీ ఈవెంట్ పేరున జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షులు గాడు వెంకటప్పడు అనాథ పిల్లలకు ఏక రూప దుస్తులు, స్కూల్ బ్యాగ్ లు, బియ్యం, నూనె డబ్బాలు అందజేశారు. అలాగే కిడ్నీ సమస్యతో బాధపడుతున్న బాబుకు, వికలాంగులకు ఆర్థిక సహాయం ఆయన అందజేశారు. కార్యక్రమం లో నిర్వాహకులు కె సంజీవ రావు, సింగనబంద సర్పంచ్ గాడు వెంకట నారాయణ, గాడు తాతి నాయుడు,జి ఎల్లయ్య, కనకల వెంకట రమణ, మొకర పైడి నాయుడు, కరుభుక్త అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో గీజర్ వాడుతున్నారా.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి

వర్షాకాలం వచ్చిందంటే చాలు చాలా మంది వేడి వాటర్ లేనిదే స్నానం చేయరు.. చల్ల నీటితో స్నానం చేస్తే జలుబు ఇతర అనారోగ్యాలకు గురవుతారు.. కాబట్టి ఎక్కువమంది వర్షాకాలంలో గీజర్ వాడతారు.మనం ఇంటికి గీజర్ తీసుకున్నపుడు అది సరైనదా లేదని నిర్ధారించుకోవాలి.. గీజర్లు ఇంట్లో అమర్చే ముందు కనెక్షన్ ఇవ్వడం లో అప్రమత్తంగా ఉండాలి. లేకుంటే షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది.వేడి నీటిని హీటర్ ఉష్ణోగ్రత కంటే 120 డిగ్రీల ఫారెన్ హిట్ తక్కువ సెట్ చేయకూడదు. ముఖ్యంగా వీటిని పిల్లలకు దూరంగా ఉంచాలి. పవర్ సప్లై సరిగ్గా అవుతుందా లేదా అనే విషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. వర్షాకాలం ముసుపే గీజర్ ను సర్వీసింగ్ చేయించడం మంచిదంటున్నారు నిపుణులు. ఈ సర్వీసింగ్ కూడా టెక్నీషియన్ ద్వారానే చేపించాలి. గీజర్ లో బ్యూటెన్ ప్రొపెన్ అనే గ్యాస్ ఉంటుంది. గీజర్ ఆన్ చేసినప్పుడు గాల్లో కార్బన్ మోనాక్సైడ్ లాంటి హానికరమైన వాయువులు కూడా విడుదలవుతాయి.

శ్వాసకోశ సమస్యలను పెంచుతుంది.అలాగే బాత్రూంలో గీజర్ను



అమర్చినప్పుడు దీనితో పాటు ఎగ్జాస్ట్ ఫాన్స్ కూడా అమర్చాలి. ముఖ్యంగా వర్షాకాలంలో గీజర్ ఆన్ చేసి షవర్ బాత్ చేయకూడదు ఇలా చేయడం వల్ల కరెంట్ షాక్ కొట్టే ప్రమాదాలు కూడా ఎక్కువనే ఉంటాయి..కాబట్టి గీజర్ ఆఫ్ చేసిన తర్వాత మాత్రమే స్నానానికి వెళ్లడం ఉత్తమం అని నిపుణులు అంటున్నారు.గీజర్ కొనేటప్పుడు బ్రాండెడ్ గీజర్లు మాత్రమే వాడాలి.. నాణ్యతలేని గీజర్ వాడడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటాయి. మొన్నటికి మొన్న హైదరాబాద్ గీజర్ నుండి గ్యాస్ లీకై ఒకే కుటుంబాని చెందిన ముగ్గురు చనిపోవడం కూడా చూసాము.. కాబట్టి వర్షకాలంలో గీజర్ వాడేవరు తప్పక ఈ జాగ్రత్తలు అన్ని పాటించాలని నిపుణులు తెలుపుతున్నారు.

## ఘనంగా డాక్టర్ నారాయణరావు జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో పౌర్ణమి సేవా సంస్థ ద్వారా ఎన్నో ఏళ్ళ నుంచి ఎంతో మంది పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ ఉచిత విద్య శిక్షణ తరగతులు పెట్టి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన సేవా తత్పరులు వైద్య రంగం ద్వారా సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యులు, అనకాపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు కళ్యాణి నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ కేకేవిఏ నారాయణరావు ఎమ్ ఎస్ సర్జన్ పుట్టినరోజు సందర్భంగా సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ హ్యూమన్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోరిబిల్లీ పరి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డుకి సంబంధించిన రూలర్ బెండ్లు,పది గ్లౌజులు 100కాటన్ వన్ యూనిట్ ఎన్టీఆర్ హాస్పిటల్ డాక్టర్ జి.కృష్ణ,టీడీపీ నాయుకులు కర్రీ చిన్న అప్పలనాయుడు,చేతుల మీదగా ఎమర్జెన్సీ స్టాఫ్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలు' - ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు హైకోర్టులో ఎదురుదెబ్బ



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.

విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో నిర్మించిన కాంక్రీట్ ప్రహరీగోడ కూల్చివేత విషయంలో స్టేటస్ కో ఇవ్వాలంటూ ఆమె చేసిన అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది.

ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని తేల్చిచెప్పింది. అక్కడి నిర్మాణాలను నిలుపుదల చేస్తూ, అక్రమ కట్టడాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సీజే నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు అమల్లో ఉన్నంత కాలం తాము మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం సాధ్యం కాదని సింగిల్ జడ్జి స్పష్టం చేశారు.

అవసరమైతే సీజే బెంచ్ వద్ద ఉన్న పిల్‌లో ప్రతివాదిగా చేరి గత ఉత్తర్వుల సవరణ కోసం అభ్యర్థన చేయవచ్చని పిటిషనర్‌కు సూచించారు. మరోవైపు నేహారెడ్డి వేసిన వ్యాజ్యంలో విశాఖ జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ ప్రతివాదిగా చేరేందుకు అనుమతిచ్చారు. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణను వారం రోజులకు వాయిదా వేశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

భీమిలి (భీమునిపట్నం) బీచ్ వద్ద సముద్రానికి సమీపంలో సీఆర్‌జడ్ (కోస్టల్ రెగ్యులేషన్ జోన్) నిబంధనలను ఉల్లంఘించి శాశ్వత నిర్మాణం చేపట్టడాన్ని సవాలు చేస్తూ మూర్తియాదవ్ సీజే ధర్మాసనం ముందు గతంలో పిల్ దాఖలు చేశారు. విచారణ జరిపిన కోర్టు.. తక్షణం నిర్మాణ పనులను నిలిపి వేయాలని ఉత్తర్వులిచ్చింది. యంత్రాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించింది. కట్టడాల విషయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. దీంతో భీమిలి బీచ్కు సమీపంలో నిర్మించిన ప్రహరీగోడ కూల్చివేతకు విశాఖ జీవీఎంసీ సహాయ సిటీ ప్లానర్(జోన్-1) ఈ నెల 18న తుది ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ నేహారెడ్డి హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద ఇటీవల వ్యాజ్యం వేశారు. సింగిల్ జడ్జి ఈ వ్యాజ్యాన్ని ఇదే వ్యవహారంతో ముడిపడి ఉన్న సీజే బెంచ్ వద్ద ఉన్న పిల్‌తో జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో నేహారెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యం, మూర్తియాదవ్ దాఖలు చేసిన పిల్పై సీజే బెంచ్ విచారణ జరిపింది. నేహారెడ్డి వేసిన వ్యాజ్యాన్ని సింగిల్ జడ్జి విచారించడమే సబబు అని అభిప్రాయపడింది. వ్యాజ్యాన్ని సింగిల్ జడ్జి వద్దకు పంపింది. దీంతో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్ సోమవారం ఈ వ్యాజ్యంపై విచారణ జరిపారు.

**విశాఖ సమాచారమ్**
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

# (మొదటి పేజీ తరువాయిలు)

## 'పెన్షన్ జాప్యం'పై సుప్రీం ఆగ్రహం.. కేంద్రానికి రూ.2లక్షల జరిమానా

నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఎన్నాళ్లు ఇది కొనసాగుతుంది? 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోంది. అయినా నిర్ణయం తీసుకోలేదు' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నవంబర్ 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది.

కేంద్రం తరపున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టీ వాదిస్తూ.. "క్షమాపణలు మాత్రమే చెప్పగలను. మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. మూడు నెలల గడువు ఇవ్వండి" అని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఆరు సమస్యలున్నాయని.. వీటిని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, ఇందుకోసం మరో అవకాశం ఇవ్వాలని కోరారు. తొలుత అందుకు న్యాయస్థానం నిరాకరించినప్పటికీ.. చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు పేర్కొంది.

## గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు కనిపించకూడదు: సీఎం చంద్రబాబు

చేసిందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## రాష్ట్రం పేరు ప్రస్తావించకుంటే నిధులు ఇవ్వనట్లా..? నిర్మల

ప్రజా శ్రేయస్సు విధానాలను తీసుకువస్తున్నాం. వికసిత్ భారత్ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం. నైపుణ్య శిక్షణ, విద్యా రంగానికి బడ్జెట్‌లో అధిక కేటాయింపులు జరిపాం. భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్ఫూర్తితో బడ్జెట్ ప్రవేశపెట్టాం" అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

## వయనాడ్ విలయం..

## కొండచరియల బీభత్సంలో 107కి చేరిన మృతులు

సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే ఎడతెరిపి లేని వర్షం కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ముండక్కైలో ఈ మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడినట్లు సమాచారం.

వరద, బురద ప్రవాహంతో వందల మంది కొట్టుకుపోయినట్లు సమాచారం. వారి ఆచూకీ కోసం సహాయక బృందాలు గాలింపు చేపడుతున్నారు. డ్రోన్లు, జాగిలాలతో అన్వేషణ సాగిస్తున్నారు. మరోవైపు, వయనాడ్ విపత్తు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుంచి రెండు రోజులు సంతాపదినాలుగా ప్రకటించింది.

**600 మంది వలస కార్మికులు ఎక్కడ? అధికారుల్లో తీవ్ర ఆందోళన**

వయనాడ్‌లో సహాయక చర్యలు ముందుకుసాగే కొద్దీ ఆందోళనకర విషయాలు వెల్లడవుతున్నాయి. తాజాగా 600 మంది వలస కార్మికుల ఆచూకీ గల్లంతైంది. దీనికి తోడు స్థానికంగా మొబైల్ ఫోన్ నెట్‌వర్క్ కూడా దెబ్బతినడం సమస్యను మరింత తీవ్రంగా మార్చింది. ముండక్కై ప్రాంతంలో ఉన్న తేయాకు, కాఫీ, యాలకుల తోటల్లో పనిచేసేందుకు పశ్చిమ బెంగాల్, అస్సాం నుంచి వందల మంది కార్మికులు వస్తుంటారు. ఇక్కడి హారిసన్ మలయాళీ ప్లాంటేషన్ లిమిటెడ్‌లో పనిచేయడానికి దాదాపు 600 మంది వచ్చారు. వీరంతా ముండక్కైలోనే నివాసం ఉంటున్నారు. తాజాగా కంపెనీ జనరల్ మేనేజర్ బెనిల్ జోన్స్ మాట్లాడుతూ "మా కార్మికులతో ఇప్పటి వరకు సంప్రదించలేకపోయాం. దీనికి తోడు మొబైల్ ఫోన్ నెట్‌వర్క్‌లు కూడా పనిచేయడంలేదు" అని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

స్థానికుల కథనం ప్రకారం ఈ ప్రాంతంలోని నాలుగు వీధుల్లో 65 కుటుంబాలు నివాసం ఉండే ప్రాంతాలపై నిన్న కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆ మొత్తం ఇళ్లు ధ్వంసమైనట్లు చెబుతున్నారు.

మరోవైపు వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనకు సంబంధించి చాలా మృతదేహాలు మల్లప్పురం చలియార్ నదిలో తేలియాడుతున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఘటనా స్థలానికి కిలోమీటర్ల దూరంలో దాదాపు 11 మృతదేహాలను స్వాధీనం చేసుకొన్నారు. వీటిల్లో చాలా వాటికి శరీర భాగాలు లేవు. ఈ రకంగా కొట్టుకొచ్చిన మూడేళ్ల పాప మృతదేహం స్థానికులను కలచివేసింది.అటవీ ప్రాంతంలోకి ఐదు మృతదేహాలు కొట్టుకు వచ్చినట్లు స్థానిక ఆదివాసీలు తెలిపారు. ఎమ్మెల్యే ఐసీ బాల కృష్ణన్ కూడా నదిలో అనేక శవాలు తేలుతున్నట్లు ధ్రువీకరించారు. కాల్పెట్టా ఎమ్మెల్యే టి సిద్ధిఖీ మాట్లాడుతూ ముండక్కై గ్రామంలో పరిస్థితి ఊహించిన దానికన్నా భయానకంగా ఉండొచ్చని పేర్కొన్నారు.

బాధితులకు సాయం చేయడానికి నౌకాదళానికి చెందిన 30 మంది గజ ఈతగాళ్లను రప్పించారు. మరోవైపు రెండు ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లను రంగంలోకి దించారు. 200 మంది సైనిక సిబ్బంది కూడా పనిచేస్తున్న విషయం తెలిసిందే.

## పెద్దజాలారిపేటలో జీవీఎంసీ కమిషనర్ పర్యటన

ప్రసాదరావుకు కమిషనర్ ఆదేశించారు.

అనంతరం పెద్ద జలారిపేట సమీపంలో ఉన్న ఎంఎస్ఎఫ్ 3 కంపోస్టు యూనిట్ ఎందుకు వినియోగం లేదని ఆరా తీసి, యూనిట్ నిర్వాహకులైన ఎర్త్ కేర్ ఎక్విప్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులను సమావేశపరచాలని, అదే ప్రాంగణంలో ఉన్న గార్బేజ్ ఈ వెహికల్స్ కు సంబంధించిన స్వాపింగ్ సర్వీస్ స్టేషన్ లో ఆపరేషన్ విధానాన్ని పరిశీలించి ఆ నిర్వాహకులు గార్బేజ్ ఈ వెహికల్స్ ఆపరేషన్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా విధులు నిర్వహించేటట్లు చూడాలని జోనల్ కమిషనర్ జె.విజయలక్ష్మి కి కమిషనర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీర్ రమణమూర్తి, ఏసిపి వెంకటేశ్వరరావు, టిపిఓ ప్రమీల, ఏ.పి.డి దుర్గాప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచస్థాయి యూనివర్సిటీగా ఏయూను తీర్చిదిద్దాలి

విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. దీనిని ప్రధానమంత్రి కౌశల్ యోజన పథకంతో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ కేంద్రం నిర్వహణ పట్ల ఏయూను అభినందించారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలలో వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలను ఆయన సందర్శించారు.

## రాజ్‌ఖర్సావాన్-బడబాంబో స్టేషన్ల మధ్య, బాంబే మెయిల్‌కు ప్రమాదం పట్టాలు తప్పిన 18 బోగీలు

సెరైకెలా జిల్లా యంత్రాంగం ప్రకారం, ఇద్దరు ప్రయాణికులు మరణించారు. గాయపడిన ప్రయాణికులను బస్సులో ఆస్పత్రికి తరలించారు. రెండు రోజుల క్రితం ఈ మార్గంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పిందని చెప్పారు. మెయిల్ ఎక్స్‌ప్రెస్ అదే గూడ్స్ రైలు కోచ్‌లను ఢీకొట్టింది మరియు దానిలోని 8-10 బోగీలు పట్టాలు తప్పాయి. అతివేగం కారణంగా కొన్ని కోచ్‌లు ఒకదానికొకటి ఢీకొనగా మరికొన్ని కోచ్‌లు మధ్యలోనే బోల్తా పడ్డాయి.

ప్రమాదం కారణంగా సౌత్ ఈస్టర్న్ రైల్వేలోని టాటానగర్-చక్రధర్‌పూర్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ప్రమాదం కారణంగా పలు రైళ్లు రద్దు చేయగా, కొన్ని రైళ్లను దారి మళ్లించిన మార్గాల్లో నడుపుతున్నారు. క్రేన్‌లు, ఇతర యంత్రాల సహాయంతో కోచ్‌లను తొలగించి చిక్కుకుపోయిన ప్రయాణికులను తరలించే పనులు కొనసాగుతున్నాయి. హౌరా-ముంబై రైలు మార్గం పూర్తిగా నిలిచిపోయింది మరియు ఇతర రైళ్లను దారి మళ్లిస్తున్నారు.

ప్రమాదం జరిగిన సమయంలో చాలా మంది ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నారు. అప్పుడు అకస్మాత్తుగా పెద్ద శబ్దం మరియు షాక్‌తో, చాలా కోచ్‌లు ఒకదాని తర్వాత ఒకటి పట్టాలు తప్పడం ప్రారంభించాయి. రైలు లోపల గందరగోళం నెలకొంది.ప్రాణాలు కాపాడుకునేందుకు అక్కడికి ఇక్కడకు పరుగులు తీయడం మొదలుపెట్టారు.పై బెర్త్‌లపై నిద్రిస్తున్న పలువురు ప్రయాణికులు కిందపడిపోయారు.వస్తువులు చెల్లాచెదురుగా పడ్డాయి.

ఈ ప్రమాదం తర్వాత, రైల్వే హెల్ప్‌లైన్ నంబర్‌లను తయారు చేసింది.టాటానగర్‌లో 06572290324, చక్రధంపూర్‌లో 06587 238072, రూర్కెలాలో 06612501072, 06612500244 మరియు హౌరా 9433357920, 033267.3821.

విశాఖ సమాచారమ్

బుధవారం 31-07-2024

## నిర్మల ప్రేమ

మానవ సంబంధాల పట్టాల మీదనే మనిషి జీవితం ముందుకు సాగుతుంది. సాటి మనిషితో సఖ్యంగా ఉండాలి. బంధాలను ఏర్పరచుకోవాలి. మనిషితో మనిషి ఏర్పరచుకునే ఆత్మీయతానుబంధాలే- బలం, బలగం.

ఏ వ్యక్తీ చెడ్డగానో, మంచిగానో పుట్టడు. పెరిగిన వాతావరణం, కుటుంబ నేపథ్యాలు మనిషి వ్యక్తిత్వంపై ప్రభావం చూపుతాయి. ప్రతి వ్యక్తిలోనూ బొమ్మబొరుసులుగా మంచిచెడులు ఉంటాయి. వ్యక్తి ప్రవర్తన పరిస్థితులకు తగ్గట్లు మారవచ్చు. కానీ, వ్యక్తిత్వం మాత్రం క్షణక్షణానికి మారకూడదు. అలా మారితే అది వ్యక్తిత్వం కాదు... స్వార్థం అవుతుంది.

ఓ రోజు గౌతమ బుద్ధుడు ధ్యానం ముగించుకుని కళ్లు తెరిచాడు. ఒక రాజు ఆయన ముందు మోకరిల్లి 'మహానుభావా! మీ వదనంలో నిరంతర ప్రశాంతతను గమనిస్తున్నాను. అది ఎలా సాధ్యపడుతోంది మీకు? ' అని ప్రశ్నించాడు.

దానికి బుద్ధుడు 'రాజా! నేనూ నీలాంటి మానవుడినే. నా ప్రశాంతతకు కారణం జీవనతత్వం. నాలో ఉన్న ప్రేమ కారణరహితమైనది. ఎలాంటి బంధాలకు బంధనాలకు కట్టుబడనిది. స్వపర భేదాలు లేకుండా సృష్టిలో సకల ప్రాణులను సమానంగా ప్రేమిస్తాను. కారణరహిత ప్రేమనే పంచుతాను. ఇదే నా ప్రశాంతతకు కారణమని అనుకుంటున్నాను' అన్నాడు. జీవించి ఉన్నప్పుడే సాటి మనుషులతో సత్సంబంధాల్ని ఏర్పరచుకోవాలి. అలా ఏర్పరచుకోగలిగిన వారే కాలాతీతంగా కారణరహిత ప్రేమను పంచగలుగుతారు. మన పెద్దలు అందించిన సంబంధాలను రాబోయే తరాలకు అందించడంలో మనం చిన్న పాత్రనైనా పోషించాలి. మన దగ్గర ఉన్నదాన్ని ఇతరులకు పంచాలి. మన వద్ద లేనిదాన్ని ఇతరుల నుంచి పొందాలి. ఈ రెంటినీ సమతులం చేసుకోగలిగిన వారు ఎటువంటి బంధంలోనైనా ఇమిడిపోగలరు. దీన్నే స్వామి వివేకానంద సామాజిక జ్ఞానం అన్నారు. మహిమాన్వితమైన మానవ సంబంధాలు ఎంతో సున్నితంగా ఉంటాయి. సన్నజాజి పూలు కోస్తున్నప్పుడు కొమ్మలు విరిగిపోయినట్టు మానవ సంబంధాలూ అంతే సున్నితాలు మరి.

మానవ సంబంధాలు మసకబారిపోతున్న కలుషిత వాతావరణంలో నేటితరం బతుకుతోంది. స్వార్థంతో కూడుకున్న నేను అన్నింటా ముందుంటోంది. కుటుంబ సభ్యులూ మనసులు విప్పి మాట్లాడుకోలేని పరిస్థితులు కల్పిస్తున్నాయి నేడు సామాజిక మాధ్యమాలు. మనిషికి తోడు మనిషే యంత్రాలు కావు. ఈ వాస్తవాన్ని రేపటి తరానికి తెలియజెప్పాల్సిన బాధ్యత ఈతరంవారిదే.

ఇంటి తరవాత మనిషి వ్యక్తిత్వం రూపుదిద్దుకొనే దేవాలయం విద్యాలయమే. అక్కడ స్నేహం దొరుకుతుంది. శిక్షణ, క్రమశిక్షణ, తప్పొప్పుల విశ్లేషణ, చదువు, సంస్కారం, మనోవికాసం కలుగుతాయి. మానవ సంబంధాలకు గట్టి పునాది ఏర్పడుతుంది. గురుశిష్య బంధం అంతర్జాలంలో దొరికే మాయాజాలం కాదు. ఆ బంధాన్ని ప్రత్యక్షంగా ద్రోణుడు అర్జునుడిలా అనుభూతి పొందాల్సిందే.

మానవ సంబంధాలు పటిష్ఠంగా ఉన్న సమాజంలోనే ఐక్యత వర్ధిల్లుతుంది. అప్పుడే భావోద్వేగాలు, ఆత్మీయతలు, విలువలు, ఆధ్యాత్మికత సమపాళ్లలో ఉండే మానవ సంబంధాలు నిరంతర ప్రవంతిలా తరానికి తరానికి మధ్య వారధిలా కొనసాగుతాయి.

### నేడు 2 వ జోన్ పరిధిలో తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 2 వ జోన్ పరిధిలో 6,7,8 వార్డుల నందు పలు ప్రాంతాలలో నేడు అనగా బుధవారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్. రవి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

రెండవ జోన్ పరిధిలో గోస్తని నది జలాలకు బోని గ్రామం వద్ద ఉన్న గోస్తని హెడ్ వాటర్ వర్క్స్ వద్ద 700MM డిఐ పైపులైను లీకులు ఏర్పడిన నందున వాటిని మరమ్మత్తులు చేయు నిమిత్తం తేదీ 31 జులై 2024 బుధవారం తాగునీరు నిలుపుదల చేయడమైనదని తెలిపారు. కావున 6 వ వార్డు పరిధిలో ఆర్. హెచ్ కాలనీ, అశోక్ నగర్, తులసినగర్, పి.యం. పాలెం హౌసింగ్ కాలనీ, బక్కన్నపాలెం, రేవల్ల పాలెం, రిక్షా కాలనీ, వైభవ్ నగర్, ప్రశాంతి నగర్, వల్లి నగర్. 7వ వార్డ్ పరిధిలో మిధిలాపురి ఉడా కాలనీ, ఓల్డ్ మధురవాడ, NGO's కాలనీ, దుర్గ నగర్ -1 & 2, 8 వ వార్డ్ పరిధిలో షిప్ యార్డ్ లేఔట్, స్టేడియం ఎదురుగా ఉన్న ప్రాంతములలో త్రాగునీటి సరఫరాకు అంతరాయము ఏర్పడుతుందని తెలిపారు. అందుకు ప్రత్యమ్నాయంగా ట్యాంకర్ల ద్వారా పైన తెలిపిన ప్రాంతాలలో ప్రజలకు తాగునీరు సరఫరా చేయబడుతుందని తెలిపారు. కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ, మంచినీటి సరఫరా విభాగము, జి.వి.యం.సి. వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కోరడమైనదని పర్యవేక్షక ఇంజనీరు తెలియజేశారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నం.
WAT-TRD-16-21-2223 DT250724

పని పేరు దాని ప్రదేశంతో:
వాల్తేరు డివిజన్‌లో నర్సీపురం (ఎస్ఎస్ఎక్స్) హాల్ట్ స్టేషన్ వద్ద ర్యాంప్ రకం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మరియు హాల్ట్ స్టేషన్ అనగా దిందు గోపాలపురం, రౌతపురం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు మరియు హైలెవెల్ ప్లాట్‌ఫామ్‌ల ఏర్పాటు కొరకు టిఆర్‌డి పనులు.

టెండరు విలువ: (రూ) 63,98,234.50, బయానా: రూ.1,28,000.00, పని పూర్తి చేయాల్సిన కాలం: 10 నెలలు.

టెండరు ముగింపు తేది మరియు సమయం
19.08.2024న 15.00 గం.లకు

ఈ టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు, ఏవేని స్వీకరించబడిన సదరు ఆఫర్లు పరిశీలించబడవు.
పై ఇ-టెండర్ల యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లో లభించును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (టిఆర్‌డి)/వాల్తేరు
PR-367/P/24-25

## రహదారుల్లో మూగజీవాల మృత్యుఘోష



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): నియంత్రించలేని అతివేగంతో ఓ పక్క వాహనదారులు మూగజీవాల పాలిట శాపమైతే మరోపక్క రాత్రి వేళల్లో రహదారిపై ఏముందో గమనించకుండా వాహనాలు నడుపుతూ రహదారిలో నిద్రిస్తున్న మూగజీవాల పాలిట మృత్యువు అవుతున్నారు కొందరు వాహనదారులు. ప్రమాదాల నివారణకు, వాహనదారుల వేగనియంత్రణకు పోలీస్ అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా పరిస్థితుల్లో మాత్రం మార్పు రావడం లేదు. మండల కేంద్రంలోని చింతపల్లిలో రోజుకో జీవి రోడ్డుపై విగత జీవిగా పడి ఉండటం స్థానికులకు విచారాన్ని కలిగిస్తుంది. మూగజీవాలైన ఆవులు, ఎద్దులు, దూడపిల్లలు వంటి వాటి యజమానులు వాటి సంరక్షణపై అశ్రద్ధ వహించడంతో అవి రహదారులపైనే నిద్రిస్తున్నాయి. రాత్రి వేళల్లో అటుగా వచ్చే వాహనదారులు వాటిని గమనించకుండా వాటి పైనుండే వాహనాలు పోనిస్తుండడంతో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ఇక కుక్కల విషయం అయితే చెప్పనవసరం లేదు...పట్టపగలే రోడ్లపై ఇష్టారాజ్యంగా సంచరిస్తూ ద్విచక్ర వాహనదారులకు చుక్కలు చూపించడమే కాకుండా అవీ గాయాల పాలవుతూ రహదారులపై విగత జీవులుగా మారుతున్నాయి. కుక్కలను ఢీ కొట్టి ఆసుపత్రి పాలైన ద్విచక్ర వాహనదారుల ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా గ్రామాలు, పట్టణాల సమీపంలోనే ఈ ఘటనలు జరుగుతుంటాయి. మూగజీవాలను అవసరాలకు వినియోగించుకోవడమే కానీ వాటి సంరక్షణకు యజమానులు శ్రద్ధ వహించకపోవడం దురదృష్టకరమని పలువురు వాపోతున్నారు. ఊర్లలో సంచరించే ఆవులు వల్ల ప్రజలకు ఇబ్బంది లేకున్నా ఇలా రహదారులపై వాటిని వదిలేస్తుండడంతో అవి ప్రమాదాలకు గురై మృత్యువాత పడటం జంతు ప్రేమికు లను కలిచి వేస్తుంది. మృతి చెందిన తర్వాత కళేబరాలను తొలగించేందుకు యజమానులు సైతం తమది కాదన్న ట్టుగా ముందుకు రాకపోవడంతో వాటిని తొలగించి ఖననం చేసేందుకు నానా ఇబ్బందులను ఎదుర్కొంటు న్నామని చింతపల్లి పంచాయతీ పారిశుధ్య కార్మికులు వాపోతున్నారు. ఆవులు, దూడలు, ఎద్దులు, గుర్రాలు వంటి వాటి యజమానులు వాటిని సురక్షిత ప్రదేశాలలో ఉంచే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, ఇలా రహదారులపై వదిలేసి వాటి మృత్యువుకు కారణం కావద్దని జంతు ప్రేమికులు కోరుతున్నారు. ఇకనుంచైనా ద్విచక్ర వాహనదారులు, వాహన చోదకులు గ్రామాలు, పట్టణాల పరిసరాలతో పాటు కూడళ్ళ సమీపంలో ముఖ్యంగా రాత్రి సమయాలలో నిర్ణీత వేగంతో పరిసరాలను గమనిస్తూ నిదానంగా వాహనాలు నడపాలని సూచిస్తున్నారు. ఉన్నతాధికారులు, పంచాయతీ అధికారులు చొరవ చూపి మూగజీవాల యజమానులకు రహదారులపై జీవాలను వదలకుండా, పాకలను ఏర్పాటు చేసుకొని సంరక్షించుకునే విధంగా అవగాహన కల్పించాలని, ఆదిశగా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

### జీవీఎంసీ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ పి.సంపత్ కుమార్ ను తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా విశాఖ నగర అభివృద్ధి తో పాటు గాజువాక నియోజవర్గం అభివృద్ధికి సహకరించాలని శాసనసభ్యులు కమిషనర్ ను కోరగా, కమిషనర్ గాజువాక ప్రాంత అభివృద్ధికి సహకరిస్తానని ఆయనకు హామీ ఇచ్చారు.

## పంచాయతీలలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పంచాయతీ అధికారి మరియు డివిజనల్ పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా రెవెన్యూ సిబ్బంది మండలంలోని ఆయా పంచాయతీలలో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని తమ్మంగుల, పెదబరడ పంచాయతీలతోపాటు గొందిపాకలు పంచాయతీలో సోమవారం నాడు పారిశుద్ధ్య పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. గొందిపాకల పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి కే పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పంచాయతీ సిబ్బందితో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా రహదారులను శుభ్రం చేయడం, చెత్తాచెదారాలను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్లను వేయడం వంటివి నిర్వహించారు. అంతేకాకుండా గ్రామస్తులకు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలనీ, వేడిగా ఉన్న ఆహార పదార్థాలతో పాటు, కాచి మరగబెట్టిన వేడి నీటిని మాత్రమే సేవించాలని సూచిస్తూ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

## రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు భీమిలి విద్యార్థులు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర స్థాయి యోగ ఛాంపియన్ షిప్ పోటీలకు భీమిలికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు యోగ ఫెడరేషన్ అఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి కోచ్, స్థానిక జెజె పవర్ జిమ్ నిర్వాహకులు నల్లా శ్రీనివాసరావు మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో పేర్కొంటూ యోగ ఫెడరేషన్ జిల్లా సంఘము ఆధ్వర్యంలో ఈ నెల 28 న సీతమ్మధార వద్ద గల కృష్ణ మందిరం లో జిల్లా స్థాయిలో యోగ విద్యార్థుల ఎంపిక జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీరిలో భీమిలి జెజె పవర్ జిమ్ కు చెందిన ఏ కోమల్ కుమార్(18-21 విభాగం) ,కె వెంకటేష్ (21-25 విభాగం) లు ఉన్నారని వారు ఈ ఏడాది సెప్టెంబర్ లో విశాఖ లో నిర్వహించనున్న 49 వ రాష్ట్ర స్థాయి యోగ ఛాంపియన్ షిప్ పోటీలకు వెళ్ళానున్నారని ఆయన ఆ ప్రకటన లో పేర్కొన్నారు . ఈ సందర్భం గా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన విద్యార్థులను పలువురు అభినందించారు.

## ఉచిత ఇసుక పంపిణీ విధానం పక్కాగా అమలుకావాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో అమలవుతున్న నూతన ఉచిత ఇసుక పంపిణీ విధానం పక్కాగా అమలు కావాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా లోని అగనంపూడి ఇసుక డిపోను ఆర్డీవో, డీడీ మైన్స్, తహశీల్దారుతో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని అమలుచేస్తుందని అన్నారు. జిల్లాలో సజావుగా, సులభతరంగా ఇసుక పంపిణీ విధానం అమలుకావాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సరఫరాలో ఎటువంటి సమస్యలు తలెత్త కుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టి, స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక ధరలను పారదర్శకంగా అమలుచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డి.హుస్సేన్ సాహెబ్, గనుల శాఖ ఉప సంచాలకులు డిఇవిఎస్ ఎస్ ఎన్.రాజు, గాజువాక తహశీల్దార్ శ్రీవల్లి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణానికి తప్పని వరద పోటు



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): అల్పపీడన ద్రోని ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంట పొలాలు, మురుగు కాలువలే కాకుండా నివాస గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు సైతం వర్షపు నీటిలో చిక్కాయి. రెండు రోజులుగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వచ్చి వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రజలకు కాస్త ఉపశమనం లభించినట్లయింది. అయితే మండలంలోని పెదబరడ పంచాయతీ లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో గిరిజన సహకార సంస్థ వారి రేషన్ డి ఆర్ డిపో వద్ద వర్షపు నీరు నిల్వ ఉండి చెరువును తలపిస్తున్నా, నేటికీ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ఆ పరిసరాలలో ఉన్న ఇళ్లన్నీ నేటికీ నీటితో నిండిపోయే ఉన్నాయి. వర్షపు నీరు ఎక్కువ మొత్తంలో నిల్వ ఉండిపోవడంతో, తమ ఇంటి గుమ్మం వరకూ నీరు చేరి, అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొందని, దాంతో పాటు ఎక్కువ రోజులపాటు నీరు నిల్వ ఉండటంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు వృద్ధి చెంది రోగాల పాలవుతున్నామని పరిసర గృహాలలో ఉంటున్న కుటుంబాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి 516ఈ నిర్మాణంలో భాగంగా గ్రామానికి మధ్యలో ఎక్కువ ఎత్తులో రహదారిని నిర్మించి వాటికి ఎత్తయిన మురుగు కాలువలు ఏర్పాటు చేశారని, కానీ ఆ కాలువలకు కల్వర్టు లేకపోవడంతో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు, మురుగు నీరు కాలువలలోకి వెళ్లకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామం పొడవునా మురుగు కాలువలు ఉన్నా, అవి ఎత్తులో ఉండడంతో కొండ ప్రాంతానికి దిగువన ఉన్న ప్రాంతంలో కొండ నుంచి వచ్చే ఊటనీరు మురుగు కాలువల లోకి వెళ్లలేక ఒక దగ్గరే స్తంభించి పోయిందని, ముఖ్యంగా రేషన్ దుకాణం వద్ద ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు. రేషన్ దుకాణం వద్ద నీరు చేరడంతో గోదాము నుంచి నిత్యావసర సరుకులు రేషన్ దుకాణానికి చేరవేసే పరిస్థితి లేకుండా పోయిందని జిసిసి సేల్స్ మేన్ పీ నెహ్రూ బాబు వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టులో ఇవ్వాల్సిన రేషన్ సరుకులు ఈ పాటికే గోదాము నుంచి తమ దుకాణానికి రావాల్సి ఉందని, అయితే దుకాణం చుట్టూ నీరు చేరడంతో సరుకులను దుకాణానికి తరలించడం వీలుకాలే దన్నారు. మోటార్ల సహాయంతో నీరుని తోడించే ప్రయత్నం చేసినప్పటికీ, కొండ నుంచి వస్తున్న ఊట నీరు కారణంగా మరలా అదే పరిస్థితి పునరావృతం అవుతుందన్నారు. తన సొంత నిధులతో జాతీయ రహదారికి నిర్మించిన డ్రైనేజీ గోడను డ్రిల్లింగ్ మిషన్ సహాయంతో రంధ్రం చేయించానని, ఐనప్పటికీ పూర్తిస్థాయిలో నీరు వెళ్లడం లేదన్నారు. రేషన్ దుకాణానికి ఆనుకుని పెద్ద పెద్ద వృక్షాలు ఉన్నాయని, నీరు నిలువ ఉండడం వల్ల నేల పూర్తిగా తడిసి వృక్షాలు కూలిపోయేలా ఉన్నాయని, జిసిసి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రేషన్ దుకాణానికి ఆనుకుని ఉన్న చెట్లను ప్రమాదం జరగక ముందే తొలగించాలని, నిల్వ ఉన్న నీరును తోడేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు రాబోయే రోజుల్లో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

### పింఛన్ల కోసం తగినంత నగదు అందుబాటులో ఉంచుకోవాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్ల పథకంలో భాగంగా పంపిణీ చేసేందుకు గాను తగినంత నగదును బ్యాంకుల వద్ద అందుబాటులో ఉంచుకోవాలని, జూలై 31వ తేదీ సాయంత్రం లోగా ఆయా అధికారులకు సంబంధిత నగదును ఖాతాలకు అనుగుణంగా అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బ్యాంకర్లను ఆదేశించారు. ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా జాగ్రత్త వహించాలని, ఆయా బ్యాంకుల్లో ఉన్న పింఛన్ల ఖాతాలకు అనుగుణంగా తగినంత నగదును ముందుగానే సమకూర్చుకొని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు స్పందించారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియ ఆగస్టు 1, 2వ తేదీల్లో మాత్రమే జరుగుతుందని, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని బ్యాంకర్లు సహకరించాలని చెప్పారు. కేవలం కొన్ని బ్రాంచిలపైనే భారం పడకుండా వచ్చే నెల నుంచి పింఛన్ల ఖాతాలను అన్ని బ్రాంచిలకు సర్దుబాటు చేయనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఫూల్ మఖానాలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు!



లోటస్ సీడ్స్, ఫూల్ మఖానా.. ఇవి చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసిన అల్పాహారం. దక్షిణ భారతదేశంలో కంటే ఉత్తర భారతదేశంలోనే వీటిని అధికంగా తింటారు. వీటిని ఎలా వండుకొని తిన్నా రుచికి రుచికి ఆరోగ్యానికి ఆరోగ్యం. అయితే వండిన తినడం కంటే కూడా పచ్చివి తింటేనే మస్తు మస్తు పోషకాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నిద్రలేమి సమస్యతో బాధపడే వారు ఫూల్ మఖానా తింటే మంచిదని వివరిస్తున్నారు.

**గ్లాసెడు పాలు తాగి ఫూల్ మఖానా తిన్నారంటే మస్తు నిద్ర:** ఆందోళన, నిద్రలేమి, నిద్ర పట్టకపోవడం వంటి సమస్యల వల్ల చాలా మందికి నిద్రకు దూరం అవుతున్నారు. అలాంటి వాళ్లకు మధ్యలో ఒక్కసారి కూడా మెలుకువ రాకుండా బాగా నిద్రపోవాలంటే రాత్రిపూట గ్లాసెడు పాలు తాగి ఆ తర్వాత ఈ ఫూల్ మఖానా తింటే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మీరు గనుక నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నట్లు అయితే ఈ చిట్కాను కచ్చితంగా పాటించి చూడండి. మంచి ఫలితాలు వస్తాయి.

**గర్భిణులు, బాలింతలకు మరింత మంచిది:** లోటస్ సీడ్స్ తినడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు వంటి పెద్ద రోగాలు దరిచేరవట. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయని.. కేలరీలు తక్కువగా ఉంటాయని తెలుస్తోంది. అలాగే సోడియం కూడా తక్కువగా ఉంటుందట. కాబట్టి రక్తపోటు ఉన్నవారు కూడా దీన్ని తినవచ్చు. పొటాషియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి అరటి పండు తిన్నంత బలం వస్తుంది. గర్భిణులు, బాలింతలకు ఫూల్ మఖానా మరింత మేలు చేస్తుంది. రక్తహీనత రాకుండా చేయడం, వచ్చిన వారిలో తగ్గించడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది.

**నూనెలో వేయించడానికి బదులు పెనం మీద వేయించుకోండి:** యాంటీ ఆక్సిడెంట్లలో ముఖ్యమైన గాలిక్ యాసిడ్, క్లోరోజెనిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి చర్మాన్ని మంచిగా మెరిపిస్తాయి. అయితే వీటిని నూనెలో వేయించకుండా నేరుగా పెనం మీద వేయించుకొని తినాలి. పచ్చివి తింటే మరింత మంచిది. వీటిని తింటే ఆకలి పెరుగుతుంది. అలాగని బరువు పెరుగుతారని అస్సలే అనుకోవద్దు. ఆకలి వేసినా బరువు తగ్గించడంలోనూ ఫూల్ మఖానా ముందే ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అడ్డుకుంటుంది.

**ఈ తామర గింజలు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తాయి:** ఇందులో హానికారక శాచురేటెడ్ కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. పీచు కూడా ఎక్కువగా ఉంటుంది. వీటిని తింటే గుండె జబ్బులు రావు. మలబద్ధకం సమస్యకు కూడా చెక్ పెట్టవచ్చు. ఫూల్ మఖానాతో వండిన వంటల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. కాబట్టి కాస్త తిన్నా పొట్ట నిండిన భావన వస్తుంది. అలాగే మానసిక ఆందోళనలు, డిప్రెషన్ వంటివి రాకుండా అడ్డుకుంటాయి. ఈ తామర గింజలను తింటే శరీరంలోని వ్యర్థాలను ఇవి బయటకు పంపిస్తాయి.

## పొట్ట తగ్గాడానికి వెల్లుల్లి, తేనె తినండి!



మీరు బరువు తగ్గడానికి సహజమైన మరియు సమర్థవంతమైన మార్గం కోసం చూస్తున్నట్లయితే, వెల్లుల్లి మరియు తేనె యొక్క శక్తివంతమైన కలయిక మీరు ప్రయత్నించవలసిన మొదటి విషయం.

వెల్లుల్లి మరియు తేనె రెండూ వాటి ఔషధ గుణాల కోసం పురాతన కాలం నుండి ఉపయోగించబడుతున్నాయి. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి గుండె ఆరోగ్యాన్ని రక్షించడం వరకు మీకు వివిధ ప్రయోజనాలను అందిస్తుంది.

అలాగే, ఈ కలయిక మీ శరీర బరువును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. వెల్లుల్లి మరియు తేనె మిశ్రమాన్ని ఇంట్లో ఎలా తయారు చేసుకోవాలి? ఈ కథనంలో బరువు తగ్గడంలో మీకు ఎలా సహాయపడుతుందో తెలుసుకోండి.

**జీవక్రియను పెంచుతుంది** : వెల్లుల్లి దాని థర్మోజెనిక్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. అంటే శరీరంలోని మెటబాలిక్ రేటును పెంచడానికి ఇది సహాయపడుతుంది. వెల్లుల్లిని తేనెలో కలిపితే, అది సహజ చక్కెరలను శక్తి వనరుగా అందిస్తుంది. ఈ కలయిక జీవక్రియను మెరుగుపరుస్తుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఆకలి అనుభూతిని తగ్గిస్తుంది వెల్లుల్లి మరియు తేనె రెండూ మీ ఆకలిని అణిచివేసే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. వెల్లుల్లి మిమ్మల్ని సంతృప్తి పరిచే సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది.

తేనె, మరోవైపు, మీ తీపిని ఆరోగ్యకరమైన రీతిలో సంతృప్తిపరచడం ద్వారా ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది. ఇది అతిగా తినకుండా నిరోధిస్తుంది మరియు బరువు తగ్గడానికి దారితీస్తుంది.

**జీర్ణక్రియకు తోడ్పడుతుంది** : వెల్లుల్లి మరియు తేనె సాంప్రదాయకంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. వెల్లుల్లి జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, తేనె జీర్ణవ్యవస్థను ఉపశమనం చేస్తుంది. ఆరోగ్యకరమైన గట్‌ను ప్రోత్సహించ డం ద్వారా, ఈ సమ్మేళనం జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది మరియు బరువు పెరగకుండా చేస్తుంది.

**రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది:** ఊబకాయం మధుమేహంతో ముడిపడి ఉంటుంది. అందువల్ల, బరువు నిర్వహణకు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా నిర్వహించడం చాలా ముఖ్యం. వెల్లుల్లి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే సమ్మేళనాల ను కలిగి ఉంటుంది మరియు తేనె తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది.

ఇది రక్తంలో చక్కెర రోగులలో నెమ్మదిగా మరియు క్రమంగా పెరుగుదలను మాత్రమే కలిగిస్తుంది. అలాగే, వెల్లుల్లి మరియు తేనె కలయిక బ్లడ్ షుగర్ స్పైక్‌లను నివారించడంలో సహాయపడుతుంది మరియు బరువు పెరిగే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తుంది:** వెల్లుల్లి మరియు తేనె రెండింటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ మరియు ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో సహాయ పడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు మీ మొత్తం ఆరోగ్యానికి మరియు బరువు తగ్గడంలో సహాయపడతాయి.

**వెల్లుల్లి మరియు తేనె ఉపయోగించడం ఎలా?** కావాల్సినవి: వెల్లుల్లి యొక్క 1 లవంగం 1 కప్పు ముడి తేనె

**తయారుచేయు విధానం:** వెల్లుల్లి రెబ్బలు ఒలిచి మెత్తగా రుబ్బుకోవాలి. మిశ్రమం మీద తేనె పోసి బాగా కలపాలి. దీన్ని గాలి చొరబడని గాజు సీసాలో వేసి మూతపెట్టి ఒక వారం పాటు నాననివ్వాలి. ఒక వారం తరువాత, వెల్లుల్లి మరియు తేనె మిశ్రమం ఉపయోగించడానికి సిద్ధంగా ఉంటుంది.

మీ బరువు తగ్గించే ప్రయాణంలో వెల్లుల్లి మరియు తేనె మిశ్రమాన్ని చేర్చుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. పైన ఇచ్చిన రెసిపీని అనుసరించడం ద్వారా మీరు ఇంట్లో వెల్లుల్లి మరియు తేనె మిశ్రమాన్ని సులభంగా తయారు చేసుకోవచ్చు.

## షుగర్ ఫ్రీ ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్ మరియు ఫ్రూట్ జ్యూస్




ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం చూస్తున్నారా? శరీరంలో చక్కెర తీసుకోవడం తగ్గించండి. షుగర్ ఫ్రీ ఫ్రూట్స్ మరియు షుగర్ ఫ్రీ ఫ్రూట్ జ్యూస్ లిస్ట్ ఇక్కడ ఉంది.

నేటి యుగంలో మిమ్మల్ని ఫిట్టర్ మరియు హెల్తీగా మార్చే జీవనశైలిని కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం తొలగించాల్సిన ఒక విషయం చక్కెర. ఊబకాయం వంటి వివిధ పరిస్థితులకు చక్కెర ప్రధాన కారణమని తెలిసింది. మీరు ప్రాసెస్ చేసిన చక్కెరలను వదులుకున్నప్పటికీ, మీరు పండ్ల చక్కెర అంశానికి కొత్తవారు కావచ్చు.

**షుగర్ ఫ్రీ ఫ్రూట్స్:** డయాబెటిక్ పేషెంట్లు తమ షుగర్ లెవెల్స్‌పై చెక్ పెట్టాలి. అనేక రకాల పండ్లలో చక్కెర శాతం తక్కువగా ఉంటుంది లేదా పూర్తిగా ఉండదు. అలాంటి పండ్ల కోసం మనం షుగర్ ఫ్రీ ఫ్రూట్స్ అనే పదాన్ని ఉపయోగిస్తాము. సహజంగా చక్కెర లేని పండ్లు ఇక్కడ జాబితా చేయబడ్డాయి.

1. **బొప్పాయి:** పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో సోడియం తక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఇది తక్కువ కొలెస్ట్రాల్ మరియు తక్కువ చక్కెర కంటెంట్‌తో సంబంధం కలిగి ఉంటుంది. తక్కువ సోడియం కంటెంట్ మరియు లైకోపీన్ యొక్క ఉనికి గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది మరియు రక్త ప్రవాహాన్ని నియంత్రిస్తుంది.బొప్పాయి విటమిన్ ఎ, సి మరియు ప్రోటీన్ వంటి పోషకాలను అందిస్తుంది. ఇందులో మంచి ఫైబర్ కూడా ఉంటుంది. షుగర్ ఫ్రీ ఫ్రూట్ వివిధ రకాల క్యాన్సర్ల నుండి కూడా రక్షిస్తుంది.

2. **దోసకాయ:** పండు వేసవి కాలంలో ప్రసిద్ధి చెందింది. ఇది శరీరంపై శీతలీకరణ మరియు హైడ్రేటింగ్ ప్రభావాన్ని అందిస్తుంది కాబట్టి ఇది సలాడ్‌ల కోసం విస్తృతంగా ఉపయోగించబడుతుంది. ఎలాంటి డైట్ ప్లాన్ కోసం, పోషకాహార నిపుణులు ఎల్లప్పుడూ దోసకాయలను చేర్చమని సూచిస్తారు. పొటాషియం మరియు విటమిన్ సి దోసకాయలో లభించే పోషకాలు. మీరు వాటిని శాండ్‌విచ్‌లు, సూప్‌లు మరియు పాస్తాలో కూడా ఉపయోగించవచ్చు.

3. **నిమ్మకాయలు:** మీరు మీ డైట్ ప్లాన్‌లో షుగర్ ఫ్రీ ఫ్రూట్ ఆప్షన్‌గా నిమ్మకాయలను చేర్చుకోవచ్చు. ఇందులో అధిక మొత్తంలో విట మిన్ సి ఉంటుంది. అలాగే, యాంటీ ఆక్సిడెంట్ కంటెంట్ రిఫ్రెష్ షుగర్ ఫ్రీ డ్రింక్స్‌కు ఇది మంచి ఎంపిక. ఒక గ్లాసు నీళ్లతో నిమ్మరసం కూడా బరువు తగ్గించే డైట్‌కి మంచి జోడింపు.

4. **జామపండ్లు** : జామ అనేది అధిక ఫైబర్ కలిగిన పండు, ఇది మధుమేహ వ్యాధికి ఉపయోగపడుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనానికి సహాయపడుతుంది మరియు అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది.

అలాగే, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఏకైక తక్కువ చక్కెర పండు ఇది. గమనించదగ్గ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే జామ పండ్లలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇంకా, ఇది టైప్ 2 డయాబెటిస్‌ను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ ప్రయోజనాలు తక్కువ షుగర్ డైట్ ప్లాన్‌కి ఇది మంచి ఎంపిక.

5. **పుచ్చకాయలు:** పుచ్చకాయ అనేది అధిక మొత్తంలో విటమిన్ సి కలిగి ఉండే ఒక హైడ్రేటింగ్ పండు. గమనించదగ్గ వాస్తవం ఏమిటంటే 100 గ్రాముల పండులో కేవలం ఆరు గ్రాముల చక్కెర ఉంటుంది. జామపండ్ల మాదిరిగానే, పుచ్చకాయలలో గ్లైసెమిక్ లోడ్ చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి మీరు పుచ్చకాయ తింటే, మీ రక్తంలో చక్కెర స్థాయిలు తక్షణమే పెరగవు.

6. **అవోకాడో:** పోషకాహార నిపుణులు అవోకాడోను ఆహార ప్రణాళికలకు ఉత్తమమైన వస్తువుగా ఇష్టపడతారు. దీనికి కారణం అధిక మొత్తంలో పోషకాలు మరియు తక్కువ చక్కెర కంటెంట్. అలాగే, అవకాడోలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది.

7. **ద్రాక్షపండు:** డైటీషియన్లు మరియు పోషకాహార నిపుణుల కోసం, ద్రాక్షపండ్లు డైట్ ప్లాన్‌లో ముఖ్యమైన భాగంగా ఉంటాయి. ద్రాక్షపండులో తక్కువ మొత్తంలో చక్కెర ఉంటుంది మరియు షుగర్-కాన్షియస్ కోసం కొవ్వు రహితంగా ఉంటుంది. దగ్గు మరియు జలుబు పరిస్థితులలో పండు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. ఇది మంచి మొత్తంలో విటమిన్ సి కంటెంట్‌ను కలిగి ఉంటుంది మరియు స్కర్వీ నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది.

8. **స్ట్రాబెర్రీలు & బ్లాక్బెర్రీస్:** స్ట్రాబెర్రీలో ఉండే పోషకాల గురించి అందరికీ తెలుసు. 100 గ్రాములలో, 5 గ్రాముల చక్కెర కంటెంట్, 2 గ్రాముల ప్రోటీన్ మరియు 5.5 గ్రాముల ఫైబర్ కంటెంట్ ఉంటుంది. అలాగే, బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ చక్కెర రహిత పండ్లు మంచి ఆహార ఎంపికగా ఉంటాయి.

9. **కివి** : కివీఫ్రూట్ అని కూడా పిలువబడే ఆకుపచ్చ రంగు పండు విటమిన్ సి మరియు ఫైబర్ యొక్క గొప్ప మూలం. ఇంకా, ఒక కివీ ముక్కలో కేవలం 6 గ్రాముల చక్కెరతో, ఇది ఒక మంచి షుగర్ ఫ్రీ ఫ్రూట్ ఆప్షన్‌ని వెతుకుతున్న వారికి అందిస్తుంది.

10. **టమోటాలు:** టొమాటోలు విటమిన్ ఎతో నిండి ఉన్నాయి మరియు మధుమేహం ఉన్న రోగులకు సూపర్ ఫుడ్. అధ్యయనాల ప్రకారం, ఈ పండ్లు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి మరియు గుండె ఆరోగ్యానికి మంచివి. లైకోపీన్ ఉనికి దీనికి కారణం.

11. పీచెస్ పీచ్‌లు రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడతాయి. పీచుల్లో క్యాలరీల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది మరియు విటమిన్ సి, ఎ మరియు పొటాషియం యొక్క మంచి చక్కెర రహిత మూలంగా ప్రసిద్ధి చెందింది. ఇది (సిఫార్సు చేయబడిన ఆహారం తీసుకోవడం) ఆర్‌డిఐ మొత్తాన్ని మెరుగుపరచడానికి ఉపయోగ పడుతుంది. ఇందులో 2 గ్రాముల ఫైబర్ మరియు 1.3 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. అలాగే, 100 గ్రాముల సర్వింగ్‌కు ఆర్‌డిఐ మొత్తం దాదాపు 20%.

12. **సీతాఫలం** : సీతాఫలం దాని సున్నా చక్కెర కంటెంట్‌కు ప్రసిద్ధి చెందింది మరియు వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఒక కప్పు సీతాఫలంలో 13 గ్రాముల కంటే తక్కువ చక్కెర మరియు ఫైబర్, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు (సిఫార్సు చేయబడిన డైటరీ అలవెన్సులు) ఆర్‌డిఎ స్థాయిలలో ఉంటాయి.

**షుగర్ ఫ్రీ ఫ్రూట్ జ్యూస్** : పండ్ల రసం ఆరోగ్యకరమైన పానీయాలలో ఒకటి. ఎక్కువ ప్రయోజనాలను పొందేందుకు, ఎలాంటి చక్కెరను జోడించకుండా పండ్ల రసాన్ని తీసుకోవడం ఉత్తమమైన మార్గం. కొన్ని షుగర్ ఫ్రీ ఫ్రూట్ జ్యూస్‌లు క్రింద ఇవ్వబడ్డాయి.

1. **టమోటా రసం** : టొమాటో జ్యూస్‌ని హెల్త్ డ్రింక్‌గా ఉపయోగించడం విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఇది రుచికరమైన చక్కెర రహిత పండ్ల రసం, ఇందులో అధిక పోషకాలు ఉంటాయి. ఒకే 250 ml సర్వింగ్‌లో కింది మొత్తంలో పోషకాలు ఉంటాయి.

2. **ఆపిల్ రసం:** అత్యంత ఆసక్తికరమైన రసాలలో ఒకటి, ఆపిల్ రసం, రెండు రకాలుగా అందుబాటులో ఉంది. మొదటిది పల్ప్ కంటెంట్ కలిగి ఉన్న మేఘావృతమైన రసం. మరొకటి స్పష్టమైన ఆపిల్ రసం. జ్యూస్‌లో మితమైన పొటాషియం ఉంటుంది, ఇది ఎలక్ట్రోలైట్‌గా పనిచేస్తుంది. ఇది నరాల సంకేతాలు మరియు గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనది. గుజ్జు రసంలో స్పష్టమైన రసం కంటే 2 నుండి 5 రెట్లు ఎక్కువ యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఉంటుంది.

3. **ఆరెంజ్** : జ్యూస్ అత్యంత ప్రజాదరణ పొందిన మరియు ఇష్టపడే జ్యూస్ రకాల్లో ఒకటి, ఆరెంజ్ జ్యూస్ సాధారణ పండ్లలో అత్యుత్తమ పోషక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది సాధారణంగా అల్పాహారం సమయంలో వినియోగించబడుతుంది మరియు పోషకాల యొక్క క్రింది కంటెంట్ విలువలను కలిగి ఉంటుంది:

జ్యూస్ ఆరోగ్యానికి మంచిదని మరియు యాంటీఆక్సిడెంట్ మరియు విటమిన్ సి యొక్క అధిక విలువను కలిగి ఉందని కనుగొనబడింది. కొన్ని నారింజ రకాలు ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే కాల్షియం యొక్క మంచి మొత్తాన్ని కలిగి ఉంటాయి.

4. **ద్రాక్షపండు రసం:** గ్రేప్‌ఫ్రూట్ జ్యూస్, గ్రేప్‌ఫ్రూట్ జ్యూస్ అనేది యాంటీఆక్సిడెంట్-రిచ్ డ్రింక్ మరియు వ్యాధులతో ప్రభావవంతంగా పోరాడటానికి సహాయపడుతుంది. ఈ షుగర్ ఫ్రీ జ్యూస్‌లోని పోషకాలు క్రింది విధంగా ఉన్నాయి.

**షుగర్ ఫ్రీ డ్రై ఫ్రూట్స్ జాబితా**

డ్రై ఫ్రూట్స్, పేరు చెప్పినట్లు, చాలా ఎక్కువ పోషక ప్రయోజనాలను కలిగి ఉన్న పండ్ల యొక్క నిర్జలీకరణ రూపాలు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ఇవి సరిపోతాయి. మధుమేహాన్ని నియంత్రించడంలో మరియు నిర్వహించడంలో సహాయపడే అత్యంత సాధారణ షుగర్ ఫ్రీ డ్రై ఫ్రూట్స్ జాబితా క్రింద ఇవ్వబడింది:

1. **వాల్నట్** : అనవసరమైన ఆహారాన్ని తినకుండా ఉండటానికి మరియు బరువు తగ్గడాన్ని నిర్వహించ డానికి సహాయపడండి. అలాగే, ఆల్ఫా-లిపోయిక్ యాసిడ్ వాపును తగ్గించడా నికి మరియు మధుమేహాన్ని నిర్వహించ డానికి సహాయపడుతుంది.

2. **బాదం:** జీర్ణవ్యవస్థ మరియు రక్తపోటు స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

3. **పిస్తాపప్పులు** : అధిక శక్తి గల సూపర్‌ఫుడ్, పిస్తాలను రెండు భోజనాల మధ్య చిరుతిండిగా ఉపయోగించవచ్చు.

4. **బెర్రీలు:** కొవ్వు లేని పెరుగుతో కలిపినప్పుడు, ఇవి డయాబెటిక్ రోగులకు గొప్ప డెజర్ట్ ఎంపిక.

5. **ఆప్రికాట్లు:** కృత్రిమ చక్కెర లేకుండా ఆహారాలకు రుచులను జోడించడానికి ఉపయోగపడుతుంది.

## ఈ డ్రింక్ తో 3 వారాల్లో అధిక బరువుకు చెక్



హెల్తీ లైఫ్ కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటుంటారు. హెల్తీ లైఫ్ కావాలంటే బరువుపై ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుంది. దాంతోపాటు శరీరం ఎప్పటికప్పుడు డీటాక్స్ అవుతుండాలి. మార్కెట్‌లో చాలా రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నా అన్నింట్లోనూ దుష్పరిణామాల ముప్పు వెంటాడుతుంది. అందుకే సహజసిద్ధమైన కొన్ని చిట్కాలతో ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.


స్థూలకాయం సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు ప్రకృతిలో చాలా రకాల పదార్థాలున్నాయి. ఇందులో ముఖ్యమైనది తెల్ల ఆనపకాయ. సాధారణంగా తెల్ల ఆనపకాయను ఎప్పుడూ చూసి ఉండరు. ఇది అన్ని ప్రాంతాల్లో లభించదు కానీ ఆరోగ్యపరంగా చాలా అద్భుతమైంది. తెల్ల ఆనపకాయ జ్యూస్ నిజంగా అద్భుతమైన ఔషధమని చెప్పవచ్చు. ఇది బరువు తగ్గించడంతో పాటు శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది. ఆనపకాయంటే ఇష్టపడేవారికి మరీ మంచిది. రుచితో పాటు బరువు తగ్గేందుకు లాభిస్తుంది. అధిక బరువు నియంత్రణ నుంచి మొదలుకుని శరీరాన్ని డీటాక్స్ చేసేంతవరకూ ఆనపకాయ వివిధ రకాలుగా ఉపయోగపడుతుంది.

ఆనపకాయ శరీరానికి ఎనర్జీ కల్గిస్తుంది. తెల్ల ఆనపకాయ జ్యూస్ శరీరానికి ఫ్రెష్‌నెస్, ఎనర్జీ అందిస్తుంది. మీ దినచర్యను అద్భుతంగా తీర్చిదిద్దుతుంది. రోజంతా ఏ విధమైన ఒత్తిడి లేకుండా ఉంటుంది. తెల్ల ఆనపకాయను నియమిత మోతాదులో రోజూ తీసుకుంటే బరువు తగ్గించవచ్చు. ఇంకా ఆరోగ్యకరమైన ఇతర ప్రయోజనాలు చాలా ఉన్నాయి.

బరువు తగ్గించడమనేది ఇటీవలి కాలంలో ఓ ఛాలెంజ్ అనే చెప్పవచ్చు. ఎందుకంటే కొంతమంది ఎన్నిరకాలుగా ప్రయత్నించినా విఫలమౌతుంటారు. ఈ పరిస్థితుల్లో తెల్ల ఆనపకాయతో ఆశించిన ఫలితాలు పొందవచ్చు. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి. పోషక పదార్థాలు మెండుగా ఉంటాయి. తెల్ల ఆనపకాయ అనేది చర్మానికి చాలా ప్రయోజనకరం. ఇందులో మిటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. మీ చర్మాన్ని సుందరంగా, మెరిసేలా చేస్తుంది. తగిన మోతాదులో రోజూ తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు.

జీర్ణవ్యవస్థను సరి చేసేందుకు తెల్ల ఆనపకాయ బాగా పనిచేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. కడుపులో తలెత్తే గ్యాస్‌ను తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరాన్ని ఎప్పటికప్పుడు డీటాక్స్ చేయడం చాలా అవసరం. ఆధునిక జీవనశైలిలో ఇది తప్పనిసరి. శరీరంలోని వివిధ అంగాల్లో పేరుకునే విష పదార్థాలను తొలగించడంతో తెల్ల ఆనపకాయ అద్భుతంగా పనిచేస్తుంది.

## శనగపిండి-బీట్ రూట్‌తో ఇలా చేస్తే.. మీ చర్మం మెరవడం ఖాయం



ఉరుకుల పరుగుల జీవితం. అంతా హడావిడి. ట్రాఫిక్ లో ఆఫీసులు, కాలే జీలకు వెళ్లి ఇంటికొచ్చే సరికి ఆ పొల్యూషన్‌లో చర్మంపై మృతకణాలు పేరుకుపోతా యి. అది టాన్‌గా మారి చర్మం నల్ల బడుతుంటుంది. దానిని క్లీన్ చేయించు కునేందుకు బ్యూటీ పార్లర్‌కు వెళ్లాలి.

రెండు-మూడు బీట్ రూట్ లను తీసుకుని వాటి తొక్కలు తీసేసి సన్నగా కోరు తీసుకోవాలి. అలా తరిగిన బీట్ రూట్ ను పూర్తిగా ఎండేంత వరకూ రెండు మూడు రోజులు ఎండలో ఎండబెట్టాలి. తడిలేకుండా పూర్తిగా ఎండిన బీట్ రూట్ పొడిని సాఫ్ట్ గా అయ్యేంత వరకూ చేతితో నలపాలి. ఇప్పుడీ బీట్ రూట్ పొడికి రెండింతలు సమంగా శనగపిండిని తీసుకుని అందులో కలుపుకోవాలి.

దీనిని ఒక గాజు సీసాలో (గాజు సీసానే ఎందుకంటే పురుగు పట్టకుండా ఉంటుంది) భద్రపరచుకోవాలి. ప్రతిరోజు రాత్రి స్నానం చేశాక రెండు మూడు స్పూన్ల ఈ మిశ్రమంలో రోజ్ వాటర్ లేదా మామూలు నీరు కలిపి.. ముఖం, మెడ, చేతులకు పట్టించాలి. అది పూర్తిగా ఆరిపోయాక చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి.

డ్రై స్కిన్ ఉన్నవారు రోజ్ వాటర్ బదులు పాలను వాడటం మంచిది. క్లీన్ చేసిన వెంటనే సబ్బు, బాడీ లోషన్, మాయిశ్చరైజర్ వంటివి వాడకూడదు. లేదంటే స్నానం చేసే ముందే శరీరానికి నలుగులా పెట్టుకోవచ్చు. ఇలా ప్రతిరోజూ చేస్తే మీ చర్మసౌందర్యం పెరగడంతో పాటు.. ముఖం కూడా కాంతివంతంగా ఉంటుంది. ముఖం, మెడ, చేతులపై పేరుకున్న టాన్ తొలగిపోతుంది.

## భీమిలిలో పునర్నిర్మించిన జీవీఎంసీ కార్యాలయాన్ని ప్రారంభించిన నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పునర్ నిర్ణయించిన భీమిలి (జోన్ - 1) కార్యాలయాన్ని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శిధిల వ్యవస్థలో ఉన్న భీమిలి జీవీఎంసీ జోన్ల కార్యాలయం (జోన్ - 1) జీవీఎంసీ నిధులతో ఆధునికరించి పూర్తి హంగులతో తీర్చిదిద్దామని, కార్యాలయం సిబ్బంది తమ కార్యాలయాన్ని సొంత ఇల్లు గా భావించి చూసుకోవాలని అలాగే గోడలపై ఎక్కడ పెడితే అక్కడ నోటీసులు అతికించరాదని, ఎప్పటికప్పుడు కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి మేయర్ సూచించారు.

## జాతీయ స్థాయి ఎంట్రీ సాధించిన ఆఫీషన్ మహమ్మద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమవరంలో జులై 27 నుంచి రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 11 చదరంగం పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ పోటీల్లో బాలికల విభాగంలో విశాఖ జిల్లాకు చెందిన ఆఫీషిన్ మహమ్మద్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం ద్వారా తెలంగాణలో త్వరలో జరిగే జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఆఫీషిన్ మహమ్మద్ ఎంపిక అయింది. ఈ సందర్భంగా విశాఖ జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రంగాల బాబూరావు మాట్లాడుతూ జాతీయ స్థాయి ఎంట్రీ సాధించడం విశాఖ జిల్లాకే గర్వకారణం అన్నారు. ఆఫీషిన్ తల్లిదండ్రులు, కోచ్ కు అభినందనలు తెలిపారు. విశాఖ జిల్లా చెస్ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్ మణికంఠరావు, వి శ్రీకాంత్, ఉమామహేశ్వర రావులు హర్షం వ్యక్తం చేశారు. కాగా చెస్ టోర్నమెంట్ లో 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రేష్ఠ శ్రవక్ కమల్ బైద్ సత్కరించారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని స్థానిక ఎ వన్ ఆడిటోరియంలో ఈరోజు జరిగిన రోటరీ డిస్ట్రిక్ట్ 3020 సన్మాన కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్‌గా 21 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రోటేరియన్ కమల్ బైద్ జీని ప్రత్యేక గౌరవంతో సత్కరించారు! భారతదేశ వ్యాప్తంగా రోటరీ సభ్యుల కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఇదే తొలిసారి! ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ రాజు సుబ్రమణ్యతో పాటు జిల్లాకు చెందిన సుమారు 500 మంది సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రపతిగా 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సభ్యులను సన్మానించడమే నేటి కార్యక్రమం ముఖ్యోద్దేశం!

కమల్ జీని ఇప్పటి వరకు వందలాది సంస్థలు, సామాజిక సంస్థలు సన్మానించాయనేది తెలియాలి. ఎందుకంటే అతని స్వభావం దానగుణం!

## ఉత్తరాంధ్ర వేద విద్వత్సభ లో యలమంచిలి వేదపాఠశాల విద్యార్థుల ప్రతిభ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం శంకరమఠంలో జరిగిన ఉత్తరాంధ్ర వేద విద్వత్సభ పరీక్షలలో యలమంచిలి పట్టణంలో గల శ్రీ గాయత్రీ వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.. వేదం లోని సంహిత, అరణ్యకం మరియు బ్రాహ్మణం ఖండ పరీక్షలలో వీరు ఉత్తీర్ణత సాధించారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శంకరమఠం ఉత్తరాంధ్ర వేద సభా నిర్వాహకులు ప్రోత్సాహకం అందించారు. వేద పాఠశాలలోని వేద అధ్యాపకులు శ్రీనివాస కులకర్ణిని సభా ముఖంగా సత్కరించారు.ఈ పరీక్షలలో ప్రవేశ పరీక్ష లో అధికార్ల శ్రీకాశ్యప్, ఈరంకి యాజ్ఞవల్క్య, ముష్టి ప్రసాద్‌లు, తైత్తిరీయ సంహితా 4వ కాణ్డంలో 4 ప్రశ్నాలలోనూ, మహేంద్రాడ శరణ్యాచార్య తైత్తిరీయ సంహిత 7ప్రశ్నలలోనూ మరియు తైత్తిరీయ సంహిత,ఆరణ్యకం మరియు బ్రాహ్మణం భాగం లో 8 ప్రశ్నల పరీక్ష లో సమర్థ కులకర్ణి,అవధూత దేవతాళకర్, భానుదేవపురపు బాల భాస్కర్ లు ఉత్తీర్ణత పొందారని గాయత్రి వేద పాఠశాల చైర్మన్ సిహెచ్ .సోమేశ్వరరావు ట్రస్ట్ కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణ మూర్తి తెలిపారు.

# హిట్ అండ్ రన్ బాధితులకు పరిహారం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** హిట్ అండ్ రన్ (గుర్తు తెలియని వాహనాలు ఢీకొన్న) కేసులలో బాధితులకు పరిహారం అందించబడుతుందని జిల్లా రెవిన్యూ అధికారి జె. కేశవనాయుడు తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఆయన చాంబరులో రెవిన్యూ, పోలీసు అదికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ కేసులలో మరణించిన వారి కుటుంబీలకు రెండులక్షలరూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి యాబదివేల రూపాయలు పరిహారం అందించబడుతుందని తెలిపారు. తరువాత వాహనం గుర్తించినట్లయితే ఇన్సూరెన్స్ కూడా క్లెయిం చేసుకొనవచ్చునని, చాలామంది బాధితులు ఇన్సూరెన్స్ క్లెయిం చేయుటకు వీలుపడదనే ఉద్దేశంతో హిట్ అండ్ రన్ కేసులలో భాదితులకు కేంద్రప్రభుత్వం అందించే పరిహారం క్లెయిం చేయుటకు ముందుకురావడం లేదన్నారు. న్యాయ సేవాధికార సంస్థ వారు బాధితులకు అవగాహన కల్పించి పరిహారం అందించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినారని, కావున జిల్లాలో నమోదైన 13 హిట్ అండ్ రన్ కేసులలో బాధితులను ఆగష్టు 2 తేదీన సాయంత్రం 5.00 గంటలకు కలెక్టరు కార్యాలయానికి తీసుకురావాలని, వారికి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా హిట్ అండ్ రన్ కేసుల బాధితులు ఉంటే శుక్రవారం సాయంత్రం 5.00 గంటలకు కలెక్టరు కార్యాలయం నకు రావాలని లేదా సంబంధిత పోలీసు స్టేషను అధికారులను సంప్రదించాలని జిల్లా రెవిన్యూ అదికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజినల్ అధికారి కె.హేమలత, సర్కిల్ ఇనస్పెక్టరు కృష్ణారావు,పి. సత్యనారాయణ, ఎస్ ఐ కె.పి.మూర్తి పాల్గొన్నారు.

# సమస్య తెలుసుకున్నారు పరిష్కారం చూపారు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రెండు రాష్ట్రాలకు రెండు జిల్లాలకు ప్రధాన రహదారి గోతులమయంగా తయారయింది వైకాపాలనలో రహదారుల గోతులు కూడా పోర్చుని కారణంగా ప్రతి నెల లక్షలాది మంది వాహనదారులు ఇబ్బందులు పడ్డారు ఎమ్మెల్యే విజయ్ చంద్ర గోతులు సమస్యల గురించి విన్నారు స్వయంగా పరిశీలించి ఆ గోతులను పూర్తిచేసి చర్యలు చేపట్టారు ప్రస్తుతం ప్రయాణికులు హ్యాపీగా తమ గమ్యస్థానాలు చేరుతున్నారు పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలం అడ్డాపుసిల వద్ద ప్రధాన రహదారి గోతులమయంగా తయారయింది ప్రతిరోజు వేలాది వాహనాలు తిరిగాడే మార్గం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇటీవల కురిసిన వర్షాలకు గోతులు మరంత పెద్దవయ్యాయి ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితి ఎదురయింది అసెంబ్లీ సమావేశాల నుంచి వచ్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర రహదారు గోతుల గురించి విన్నారు తక్షణం వాటిని సరి చేసే చర్యలు చేపట్టారు రహదారి బాగుపడడంతో వాహనదారులు సుఖంగా ప్రయాణం చేస్తున్నారు జై విజయ్ చంద్ర అంటూ కొనియాడుతున్నారు.

# నాబార్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురంలోని ఎస్ఎన్‌పి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నాబార్డు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. నాబార్డ్ రాష్ట్రంలోని ఆశావహ జిల్లాలైన పార్వతీపురం మన్యం , అల్లూరి సీతారామరాజు జిల్లాలకు కొత్త కార్యాలయాలను మంజూరు చేసింది. పార్వతీపురంలో కార్యాలయాన్ని ప్రారంభించేందుకు నాబార్డు అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. డిఎస్ దినేష్ కుమార్ రెడ్డి ని నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారిగా నియమించారు.ఈ సందర్భంగా శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాకు బ్యాంకులు మంచి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. నీతి ఆయోగ్ పార్వతీపురం మన్యం జిల్లాను ఆశావహ జిల్లాగా గుర్తించిందని, బ్యాంకర్ల మద్దతుతో సాధ్యమైన అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. జిల్లాలో భిన్నమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయని, కొద్దిపాటి జీవనోపాధి కార్యక్రమాలు, తదితర అంశాలు ఉన్నాయని ఆయన అన్నారు. జిల్లా అన్ని రంగాల్లో రాణించి మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని, ఇందుకు నాబార్డు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో నైపుణ్య శిక్షణా కార్యక్రమం చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఎపి రీజియన్ సిజిఎం ఎం ఆర్ గోపాల్, శ్రీకాకుళం డిసిసిబి సిఇఓ వర ప్రసాద్, ఎపిజివిబి ఆర్ ఎం అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మహాసభ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో జరిగిన ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మహాసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఐ.వి .సుబ్బారావు, చందు జనార్ధన, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి సోమ సుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు.. సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, రాష్ట్ర నాయకులు ఈశ్వరరావు, చంద్ర రావు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు శివ, అచ్యుతరావు తదితరులు పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం.. యూనియన్ బలోపేతం, ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టులకు చేస్తున్న సేవలు, చేస్తున్న పోరాటం గురించి వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు, ఆడారి కొండలరావు, సాక్షి కోటేశ్వరరావు, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ లీల ప్రసాద్, మనభూమి సత్యనారాయణ వంటి సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించి సన్మానించారు. అలాగే విశాఖ జిల్లా ఏపీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గాన్ని, ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రకటించారు. ఏపీయూడబ్ల్యూజే అనుబంధ యూనియన్ గావున్న ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గాన్ని కూడా ఈ మహాసభలో ప్రకటించారు.

# దక్షిణ వైసిపి శ్రేణులకు, ప్రజలకు అండగా "వాసుపల్లి"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న 38వ వార్డు చెందిన చిన్ని కృష్ణకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. మంగళవారం ఉదయం ఆయన 38 వార్డులో నివాసం ఉన్న చిన్నికృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించి మా కుటుంబానికి అండగా భరోసా కల్పించారు. అతని కుటుంబ జీవన నేపథ్యం తెలుసుకొని అనారోగ్యంతోపాటు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్టు స్వయంగా తెలుసుకుని చిన్ని కృష్ణకు వాసుపల్లి గణేష్ కుమార్ 5000 రూపాయలు తన సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో అవసరమైతే ఆర్థికంగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలు, పేదల పక్షంలో నిలబడి పోరాటాలు చేసి ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ ఆదుకుంటుందని తెలిపారు. తాను అధికారంలో ఉన్న లేకున్నా ఎల్లప్పుడూ దక్షిణ నియోజకవర్గంలో ప్రజలను ఆదుకుంటూ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌కు మంచి స్పందన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతిపురం మంగళవారం ఎమ్మెల్యే విజయచంద్ర నిర్వహించిన ప్రజా దర్బార్ కు మంచి స్పందన కనిపించింది పలు ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలు విన్నవించుకున్నారు వీధి రోడ్లు కావాలని , తాగునీటి సమస్య పరిష్కరించాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ పలువురు ఎమ్మెల్యే వినతి పత్రాలు అందించారు ప్రతి వినతి పత్రాన్ని క్షుణ్ణంగా చదివి ఫిర్యాదుదారులతో ఎమ్మెల్యే మాట్లాడారు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు తక్షణమే పరిష్కరించగలిగే సమస్యలపై ఆయా అధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించాలని ఆదేశించారు మిగతా సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# 108 ఎందుకు విశిష్టం?




మన సంస్కృతిలో 108 సంఖ్యకు చాలా ప్రాధాన్యత ఉంది. మనం పవిత్రంగా భావించే ఉపనిషత్తుల సంఖ్య 108. పూజలో ప్రతి దేవుడికీ అష్టోత్తర శతనామావళి చదువుతారన్నది ప్రత్యేకంగా చెప్పన వసరం లేదు. ఆ మంత్రాలను జపించేందుకు జపమాలలో 108 పూసలుంటాయి. అనేక ఆధ్యాత్మిక గ్రంథాల్లో శ్లోకాలు, శతకాల్లో పద్యాలు 108 సంఖ్య ఉండేలా రాస్తారు. మనిషి ప్రవృత్తికి సంబంధించి బ్రహ్మాండం 27 చంద్రసూచికలైన నక్షత్రాలతో ఒక్కోటి నాలుగు పాదాలతో ఉంటుందని జ్యోతిషశాస్త్రం గుర్తించింది. ఇది 27X4=108 పాదాలుంటాయి. అవే 108 ప్రాథమిక మానవ ప్రవృత్తులు. శిశువు జనన సమయంలో చంద్రుడు ఏ పాదంలో ఉంటాడో దాని ప్రభావం ఆ వ్యక్తి జీవితంలో, వృత్తిలో, ఆనందంలో, కుటుంబంలో చివరికి మోక్షమార్గంలో కూడా ప్రతిఫలిస్తుంది.

ఆయుర్వేదం మన శరీరంలో 108 మర్మస్థానాలను గుర్తించింది. వీటి ద్వారా ప్రాణశక్తి జీవిని చైతన్యపరుస్తుంది. శ్రీచక్ర యంత్రంలో 54 స్త్రీ, 54 పురుష అంతర్భాగాల చొప్పున 108 ఉంటాయి. భరతుడు తన నాట్యశాస్త్రంలో కాళ్లూ, చేతులూ కలిపి చేసే నాట్యభంగిమల సంఖ్య 108 అన్నాడు. 54 సంస్కృత అక్షరాలకు శివ-శక్తి తత్వాలైన స్త్రీ, పురుష రూపాలు ఉంటాయి. వాటి సంఖ్య 108. మన కాలగణన ప్రకారం బ్రహ్మకు ఒకరోజు అంటే నాలుగు యుగాల మొత్తం 4320000 సంవత్సరాలు. ఈ సంఖ్యను 108తో భాగిస్తే శేషం మిగలదు. ఇలా కూడా ఈ సంఖ్యకు ప్రత్యేకత లభించింది అంటారు. బౌద్ధులు, జైనులు, సిక్కులు, తదితరులు కూడా 108 సంఖ్యకు ప్రాముఖ్యత ఇస్తారు. ఆత్మ తనలోని దైవత్వాన్ని అందుకోవడానికి 108 మెట్లు ఎక్కాలని వారు విశ్వసిస్తారు.

## ఆగస్టు 3 నుంచి 6 వరకు కేరళ ఆయుర్వేద శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు ఆగస్టు 3 నుంచి 6 వరకు కేరళ ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్టు వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినుప్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టర్ కే యం ఉన్నికృష్ణన్ నాయర్ 4 రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. డాక్టర్ ను సంప్రదించాలనుకే వారు అపాయింట్మెంట్ కొరకు 7675861446 లేదా ల్యాండ్ లైన్ లో 0891-2568264 నెంబర్ లో సంప్రదించ వచ్చునన్నారు. చర్మ వ్యాధులు, ఆర్థ్రైటిస్, సైనసైటిస్, సోరియాసిస్, వత్తిడి, ఈ ఎన్ టి సమస్యలు, హైపర్ టెన్షన్ (ఆందోళన) , ఆర్థ్రైటిస్ (కీళ్ళ వ్యాధులు ), నడుం నొప్పి, స్పాండిలైటిస్, మానసిక వత్తిడి, నిద్రలేమి, రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ నాయర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మురళి నగర్ శ్రీదేవి పార్క్ సమీపంలో గల తమ కేంద్రంలో నేరుగా వచ్చి కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

## కలెక్టర్ శ్రీ హరేంధిర ప్రసాద్ గారిని, జీవీఎంసీ కమిషనర్ శ్రీ సంపత్ కుమార్ గారిని కలసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ హరేంధిర ప్రసాద్ గారికి, జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్‌కి శాలువా వేసి , బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ పెద్దలు శ్రీ వేణు, జగన్ పాల్గొన్నారు.

# పీఎంఈజీపీ కింది 600 పారిశ్రామిక యూనిట్లు స్థాపించాలి

## బ్యాంకర్ల సమావేశంలో నిర్దేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

## సులభతర విధానంలో రుణాలు మంజూరు చేయాలని అధికారులకు హితవు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) కింద జిల్లాలో 600 వరకు పారిశ్రామిక యూనిట్లు స్థాపించేందుకు అధికారులు, బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నిర్దేశించారు. స్టాండప్ ఇండియా పథకానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు. ఎంటర్ ప్రెన్యూర్స్కు, రైతులకు, విద్యార్థులకు సులభతర విధానంలో రుణాలు మంజూరు చేయాలని సూచించారు. స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగిన డీసీసీ (డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ -బ్యాంకర్ల) సమావేశంలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు, బ్యాంకర్లు సమష్టి కృషి చేయాలని చెప్పారు. ఈ క్రమంలో జిల్లాలోని వివిధ బ్యాంకులు అందించిన ఆర్థిక సాయం గురించి, 2024, మార్చి త్రైమాసికంలో చేరుకున్న లక్ష్యాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కల్పనకు సంబంధించిన పథకాలపై అందరూ దృష్టి సారించాలని, పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పేందుకు ఆసక్తి చూపే ఔత్సాహికులకు తగిన సహకారం అందించాలని పేర్కొన్నారు. స్టాండప్ ఇండియా పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ మహిళలకు అండగా నిలవాలని, యూనిట్లు నెలకొల్పేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పీఎంఈజీపీ కింద జిల్లాలో 600 వరకు వివిధ విభాగాల పరిధిలోకి వచ్చే పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పేందుకు అధికారులు, బ్యాంకర్లు సమష్టి కృషి చేయాలని నిర్దేశించారు. రుణాల మంజూరు విషయంలో స్నేహపూర్వక విధానాలు అమలు చేయాలని సూచించారు. రైతులకు, విద్యార్థులకు సకాలంలో ఆర్థిక సాయం అందించాలని చెప్పారు. టిడ్కో గృహ లబ్ధిదారులకు తగిన విధంగా సహకారం అందించాలని బ్యాంకర్లను కోరారు. రుణ చెల్లింపు గడువును పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడాలని సూచించారు. సామాజిక భద్రతా పథకాల అమలు విషయంలో, రుణ మంజూరు విషయంలో సానుకూలంగా స్పందించాలని, విద్యా, వ్యవసాయం, గృహ నిర్మాణ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సేవలందించాలని పేర్కొన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేయాలని, ఆర్థికపరమైన అంశాలపై ప్రత్యేక అవగాహన శిబిరాలు పెట్టాలని సూచించారు.

సమావేశంలో ఎల్.డి.ఎం. శ్రీనివాసరావు, ఆర్బీఐ ప్రతినిధి పూర్ణిమ, పరిశ్రమల శాఖ జీఎం గణపతి, డీఆర్డీఏ పీడీ శోభారాణి, వ్యవసాయ అధికారి అప్పలస్వామి, బీసీ కార్పొరేషన్ ఈడీ ప్రసాద్, యూసీడీ పీడీ ఫణిరాం, ఇతర అధికారులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఇతర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్లు పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): :పార్వతీపురం నియోజకవర్గం అడ్డాపుశీల పంచాయతీ పరిసర ప్రాంతాల్లోని, మండల పరిధిలోని పలుచోట్ల అక్రమ లేఔట్లను ఎమ్మెల్యే విజయచంద్ర పరిశీలించారు రెవిన్యూ అధికారులతో మాట్లాడి వాటి పూర్వపరాలపై ఆరా తీశారు అక్రమ లేఅవుట్లు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులు ఆదేశించారు ప్రభుత్వ భూములు స్థలాలు ఆక్రమణ గురి అయితే సహించేది లేదని హెచ్చరించారు.

## మత్స్య కార పాఠశాలలో థీమ్ " శిక్ష సప్తహ " 7వ రోజు శుభ తిధి భోజనం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తూర్పు నియోజక వర్గం పరిధి 18 వ వార్డు బీచ్ రోడ్ లో గల వాసవానిపాలెం ప్రభుత్వ మత్స్యకార పాఠశాలలో ఈ సంవత్సరం ప్రభుత్వము చేపట్టిన థీమ్ " శిక్ష సప్తహ " 7వ రోజు శుభ తిధి భోజనం స్కూల్ పిల్లలతో కలిసి సోమవారం స్కూలు ఉపాధ్యాయులు స్మార్ట్ సిటీ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఫౌండర్ సెక్రెటరీ పేర్ల భాస్కరరావు విద్యార్థి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. పిల్లలకు అరటి పళ్ళు స్వీటు భోజనము చేయడం జరిగింది. విద్యాశాఖ వారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ సప్తహ భోజనం కార్యక్రమం చాలా అద్భుతంగా జరిగినందుకు చాలా సంతోషిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. సత్యవేణి , ఉపాధ్యాయులు రవి, గాయత్రి , స్కూల్ యాజమాన్యం చైర్మన్ పేర్ల భాస్కరరావు పాల్గొనడం జరిగింది.

## సౌరబ్ కుమార్ గారిని కలిసి రద్దు చేయబడిన 28 సబ్జెక్టులను తిరిగి పునరుద్ధరించాలని కోరిన యూనివర్శిటీ పరిరక్షణ సభ్యులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర యూనివర్సిటీ కి విచ్చేసినటువంటి సౌరబ్ కుమార్ గౌర్‌ని ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చాంబర్లో ఆంధ్రా యూనివర్సిటీ పరిరక్షణ సభ్యులు ఆంధ్ర యూనివర్సిటీలో గత వైస్ ఛాన్సర్ పివిజెడి ప్రసాద్ రెడ్డి పై న్యాయ విచారణకు ఆదేశించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ, ఉన్నత విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ కోరడం జరిగింది., రోష నిధులలో 10 కోట్లు దివ్యాంగులకు ఖర్చు చేయవలసి ఉన్న దారి మళ్ళించడం జరిగింది.. ఏ డేట్ ఫ్యాకల్టీని వెనక్కి పంపించాలని, ఎడ్జస్ట్ సెంట్ మరియు ప్రాక్టీస్ ఇన్ ప్రొఫెసర్ పోస్ట్ లనునిబంధనలకు విరుద్ధంగా నియమించిన వారి పోస్టులను రద్దు చేయాలని కోరడం జరిగింది , సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆఫీస్ నందు జరిగిన వయసు దహనంపై విచారణ జరిపించాలని స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ లో సొంత అకౌంట్లు నిర్వహణ మరియు నోటిఫికేషన్ లేకుండా ఫ్యాకల్టీ నియమించడం తదితర అంశాలపై దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని కోరడం జరిగింది రిటైర్డ్ పీపుల్స్ వెంటనే వెనక్కు పంపాలి అని ఈ సందర్భంగా కోరడం జరిగింది రద్దు చేయబడిన 28 సబ్జెక్టులను తిరిగి పునరుద్ధరించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ ఎం ఎం సురేష్ మీనన్ కార్యదర్శిడాక్టర్ పాన్నాడ శ్రీనివాసరావు డాక్టర్ డాక్టర్ దాస్ డాక్టర్ సూరి డాక్టర్ భాను తదితరులు పాల్గొన్నారు.

# కుసులవాడ మైనింగ్ నోటిఫికేషన్ రద్దు చేయాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులవాడ గ్రామ సర్వే నెంబరు 104 లో మైనింగ్ కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. ఆయన ఎల్లమ్మ తోట వద్ద గల సిపిఎం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

సిపిఎం ప్రతినిధి బృందం ఈ భూములను సోమవారం పరిశీలించింది అని గుర్తు చేశారు. భారీ కొండలు,చెట్లు,పచ్చని పంటలతో ఈ ప్రాంతం ప్రకృతి నిలయంగా ఉంది.

ఇక్కడమైనింగ్ చేపడితే కొండలు ధ్వంసం అవుతాయన్నారు. ప్రకృతికి అపార నష్టం జరుగుతుందన్నారు. ప్రజల పంటలు దెబ్బతింటాయని, కాలుష్యం పెరుగుతుందన్నారు. త్రాగునీరు,గాలి కలుషితం అవుతుందన్నారు. తుఫాన్లు వంటి ప్రకృతి విపత్తుల నుండి రక్షణ కరువవుతుందన్నారు.

ఇంతటి కీలకమైన ఈ భూముల్లో క్వార్ట్ జైట్ మైనింగ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎస్ ఓ 15 33 నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. కుసులవాడ గ్రామ సర్వే నెంబరు 104 లో 7.991 హెక్టార్లలో రఫ్ స్టోన్ గ్రావెల్ మైనింగ్ ని వి ఆర్ ఇన్ఫ్రా అండ్ టెక్నాలజీస్ అను ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని చెప్పారు.

ప్రకృతి సంపదను, ప్రజల ఆరోగ్యాలను కాపాడవలసిన ప్రభుత్వాలే ప్రకృతి విధ్వంసానికి పూనుకోవడం అమానుషం అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కుసులవాడ మైనింగ్ నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయించి,ప్రకృతి సంపదను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

మీడియా సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్ మూర్తి, సిటు నేత కుమార్ పాల్గొన్నారు.

# ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకున్న గరికపాటి ప్రవచనాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలలో భాగంగా మహా సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచనాలు కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుతుంది. శ్రీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమంలో లలిత సహస్రనామాలలో మొదటి వచనం శ్రీ మాత్రే నమః అనే అంశంపై ఆయన ప్రసంగించారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కరుణాకటాక్షాలపై ఆయన ప్రసంగం సాగిస్తూ శ్రీ మాత్రే నమః అని నిత్యం స్మరించుకోవడం వలన జీవితం సాఫీగా సాగుతుందన్నారు. పిల్లలను చిన్నప్పుడు నుండి భక్తి భావాలతో పెంచాలని, హిందూ సాంప్రదాయం ప్రకారం ప్రతి ఒక్కరు నుదుటి పై కుంకుమ బొట్టు పెట్టుకోవాలన్నారు. కుంకుమ బొట్టుకు అంతటి విశిష్టత ఉందన్నారు. బాల్యంలో పిల్లలను గారాబం చేయకూడదని చెట్టు మీద నుండి పడి దెబ్బ తట్టుకోలేని వాడు జీవితంలో ఎదురయ్యే దెబ్బలను ఎలా తట్టుకోగలడు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు సన్మార్గంలో నడిచేలా శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఒక్కడు ప్రశాంతంగా జీవించగలుగుతున్నామంటే అందుకు కారణం పంట పండించే రైతు సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం కాపలాకాసే సైనికుడు అన్నారు జై జవాన్ జై కిసాన్ అనే రెండు పదాలు మర్చిపోకూడదు అన్నారు. ప్రతి ఒక్కరు బాంధవ్యాలను దూరం చేసుకోకూడదని చెబుతూ బంధానికి బాంధవ్యాలకి మధ్య ఉండే వ్యత్యాసాన్ని తనదైన ప్రసంగ శైలి లో చెప్పి ప్రేక్షకులను ఆలోచింపజేశారు. ధనర్జన కోసం విదేశాల్లో ఉద్యోగాలు కోసం వెంపర్లాడుతున్నారని అమెరికాలో ఇప్పటికీ 650 మంది హత్యలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు ముఖ్యం కాదని ఆనందంగా జీవించడం ముఖ్యం అని చెబుతూ వజ్రాలు ఉన్నవాడు మరమరాలు తినే పరిస్థితి ఉండదు. మరమరాలు హాయిగా ఆరగించి వారి వద్ద వజ్రాలు ఉండవని అన్నారు. ప్రతినిత్యం అమ్మవారిని ధ్యానం చేసే వారికి జీవితంలో ప్రశాంతత లభిస్తుందన్నారు. వివాహ వ్యవస్థ , వ్యాసభారతంలోని కొన్ని ఘట్టాలను ప్రవచనాలలో మిళితం చేస్తూ వివరించారు.ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కొరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుప్రోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న డాక్టర్ నారాయణరావు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కేకేవి నారాయణరావు జన్మదిన సందర్భంగా స్థానిక గవరపాలెం పార్క్ సెంటర్ లో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ ట్రెస్ట్ బోర్డ్ చైర్మన్ పాలిమేర నాయుడు డాక్టర్ నారాయణరావు దంపతులకు శాలువావేసి పూలమాలలతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో దాడి వాసు రైతు సంఘం నాయకులు విల్లూరి రాము బుద్ధ భువనేశ్వర రావు, కొనతాల త్రినాథ్, కాంద్రేగుల ప్రభు, కెవిఎస్ అప్పారావు కాంద్రేగుల రమేష్ బుద్ధ లక్ష్మి అప్పా రావు , కొణతాల రాజారావు తదితరులు పాల్గొని డాక్టర్ నారాయణరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రీడాకారులు ఒలింపిక్స్ లో భారత్ విజయ పతాకం ఎగరవేయాలి




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పారిస్ వేదికగా జులై 26 నుంచి ఆగస్టు 11 వరకు జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు విజయాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఒలింపిక్ క్రీడలపై ప్రజల్లో అవగాహన, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు గాను చీర్ ఫర్ భారత్ పేరుతో సెల్ఫీ పాయింట్ ను కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయం ప్రారంభించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సెల్ఫీ పాయింట్ ను కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లాలో ఒలింపిక్స్ క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకుగాను పాఠశాలల్లో మరియు కళాశాలల్లో క్విజ్ మరియు సెమినార్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేయడంతో పాటు క్రీడల పట్ల అవగాహన పెంపొందించారు.జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి, ఎల్.వి. రమణ, శిక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఆగస్టు 1న ఇంటి వద్దకే పింఛన్

## జిల్లా తెలుగుయువత అధికారప్రతినిధి మురళి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఆగష్టు నెల 1 వ తేదీన పెన్షన్ పంపిణీ కి ప్రభుత్వం ఈ క్రింది విధంగా సూచనలు చేసిందనిపింఛన్ల పంపిణీని ఆగస్టు 1న పింఛను పంపిణీ సచివాలయం సిబ్బంది ఉదయం 6.00 గంటలకు వృద్ధాప్య,వితంతు పింఛన్ 4000 రూపాయలు వికలాంగు పింఛన్ 6000 రూపాయలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మాట ఇచ్చిన ప్రకారం ఆగస్టు నెల పింఛన్ లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ ఇస్తారని జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మునిసిపల్ 23వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి అన్నారు. మొదటి రోజే 99% పంపిణీ పూర్తి కావాలని సాంకేతిక సమస్యలు తలెత్తితే ప్రభుత్వం సూచించిన ప్రకారం రెండో రోజు పంపిణీ చేయాల్సి ఉంటుందని మూడవ రోజు పంపిణీ లేదు కాబట్టి పింఛనుదారులు దూర ప్రాంతాలకు వెళ్లిన,ఎక్కడ ఉన్నా ఆగస్టు ఒకటి రెండో తేదీన తప్పనిసరిగా మీ ఇంటి వద్ద ఉండి పింఛన్ తీసుకోవాల్సిందిగా మురళి పెన్షన్ లబ్ధిదారులను కోరారు.

## ఘనంగా కుమార్ రాజా జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ మలసాల భరత్ కుమార్ సోదరుడు యువ నాయకులు మలసాల కుమార్ రాజా జన్మదిన వేడుకలు స్థానిక రింగ్ రోడ్డు లో ఉన్న వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం పేదలకు కుమార్ రాజా చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు,జాజుల రమేష్,మలసాల కిషోర్, బొడ్డేడ శివ,కలగా గున్నయ్య నాయుడు, కొణతాల మురళీకృష్ణ, పెద్దిశెట్టి గోవిందు, కేఎం నాయుడు, ఆళ్ల నాగేశ్వరరావు,గైపురి రాజు, మున్నూరు శ్రీను, వేగి త్రినాథ్,నడిశెట్టి మధు, ఉగ్గిన అప్పారావు,లాయర్ నర్సింగరావు,లగిశెట్టి గణేష్,కారుకొండ కన్నారావు, బుద్ధ రాజు, పెంటకోట శ్రీను, నాగరాజు, శ్యామ్ సన్, ఏడువాకుల నారాయణరావు, పెద్దడ రమా శంకర్, కృష్ణ చైతన్య,జ్ఞాన దీప్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లేడీ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ పై గ్యాంగ్ రేప్

సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తున్న ఓ యువతిని.. పార్టీ పేరుతో హోటల్ కు తీసుకెళ్లిన స్నేహితులు ఆమెపై గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారు. ఈ ఘటన హైదరాబాద్ లోని వనస్థలిపురం పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిటీకి చెందిన ఓ యువతి సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తోంది. ఇటీవల పార్టీ ఉందని చెప్పి ఆమెను స్నేహితులు ఓ హోటల్ రూమ్ కు తీసుకెళ్లారు. ఆ తర్వాత అక్కడికి మరో వ్యక్తి వచ్చాడు. అందరూ కలిసి మద్యం తాగారు. అయితే, ఆ తర్వాత ఆమెపై స్నేహితులు గ్యాంగ్ కు రేప్ కు పాల్పడ్డారు. వారితో పాటు కొత్తగా వచ్చిన వ్యక్తి కూడా అత్యాచారం చేసినట్లు చెబుతూ యువతి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో కంప్లయింట్ చేసింది. కేసు ఫైల్ చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. యువతితో పాటు ఉన్న స్నేహితులంతా సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్స్ గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనకు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# సినిమా

## 'థగ్ లైఫ్'లో మరో ఇద్దరు నటీనటులు..




కమల్‌హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో ఇది రూపొందుతోంది. ఇప్పటికే ఇందులో స్టార్స్ నటిస్తుండగా.. తాజాగా మరో ఇద్దరూ నటీనటులు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. నటి అభిరామి, సీనియర్ నటుడు నాజర్ ఈ చిత్రంలో నటించనున్నట్లు తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది.

కమల్‌హాసన్ చిత్రంలో మరోసారి భాగం కావడం ఎంతో ఆనందంగా ఉందని అభిరామి తెలిపారు. 2004లో ఆమె కమల్ హాసన్ సినిమా 'విరుమండీ'లో నటించారు. మళ్లీ 20 ఏళ్లకు ఆయన చిత్రంలో అవకాశం రావడం.. అదీ మణిరత్నం దర్శకత్వంలో చేస్తుండడం కలలా ఉందన్నారు. నిర్మాణ సంస్థ పోస్ట్‌ను రీ షేర్ చేసిన అభిరామి.. 'కలలు కనడం ఎప్పటికీ ఆపకండి. ఎందుకంటే ఏదో ఒకరోజు అవి నిజమవుతాయి' అని రాశారు. అభిరామి ప్రస్తుతం నాని హీరోగా తెరకెక్కుతోన్న 'సరిపోదా శనివారం'లోనూ నటిస్తోన్న సంగతి తెలిసిందే.

'థగ్ లైఫ్' విషయానికొస్తే.. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా భారీ తారాగణంతో, అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులతో సిద్ధమవుతోంది. 'నాయకన్' లాంటి హిట్ తర్వాత కమల్‌హాసన్ - మణిరత్నం కాంబోలో 36 ఏళ్లకు వస్తోన్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. బాలీవుడ్ నటుడు అలీ ఫజల్ ఇందులో నటిస్తోన్నారు. త్రిష కథానాయిక. మలయాళ నటుడు జోజు జార్జ్‌తో పాటు హీరో గౌతమ్ కార్తీక్, ఐశ్వర్య లక్ష్మి ఇందులో కీలక పాత్రలు పోషించనున్నారు. ఎ.ఆర్.రెహమాన్ స్వరాలు అందించనున్నారు.

## 'కల్కి' టీమ్ సర్‌ప్రైజ్ ఇవ్వనుందా..



ప్రభాస్ హీరోగా నాగ్‌అశ్విన్ దర్శకత్వం వహించిన చిత్రం 'కల్కి 2898ఏడీ'. విడుదలైన రోజు నుంచి బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో సందడి చేస్తుంది. ప్రస్తుతం చిత్ర బృందమంతా ఈ విజయాన్ని ఆస్వాదిస్తోంది. తాజాగా అమితాబ్ తన బ్లాగ్‌లో పెట్టిన ఓ పోస్ట్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచింది.

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే బిగ్‌బీ.. 'కల్కి'ని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. "'కల్కి' టీమ్ కొంతమందితో ఒక షో ప్లాన్ చేస్తుంది. దానికోసం ఇప్పటికే వర్క్ మొదలైంది. నేనూ పని చేస్తున్నాను. దయచేసి ఈ పోస్ట్‌ను ఆహ్వానంగా భావించొద్దు. ఇది ఇంకా ప్రణాళిక దశలోనే ఉంది. ఇది ఫలించొచ్చు.. విఫలమవ్వచ్చు. లవ్ యూ ఆల్' అని రాసుకొచ్చారు. దీంతో 'కల్కి' టీమ్ సర్‌ప్రైజ్ ఇవ్వనుందా అని అందరూ అనుకుంటున్నారు.

ఎన్నో అంచనాల మధ్య జూన్ నెలాఖరులో ప్రపంచవ్యాప్తంగా 'కల్కి' విడుదలై సినీప్రియుల ప్రశంసలు సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ ఈ సినిమా రూ.1,100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇతిహాసాలతో కూడిన ఈ సైన్స్ ఫిక్షన్ మూవీ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచింది. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ లాంటి ప్రముఖ నటుల కీలకపాత్రలు పోషించగా, విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ లాంటి యంగ్ హీరోల అతిథి పాత్రలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## మంచు విష్ణు నిర్ణయం.. ప్రశంసలు కురిపించిన మీనా




అసత్య వార్తలను ప్రచారం చేస్తోన్న కొన్ని యూట్యూబ్ ఛానళ్లను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) ఇటీవల రద్దు చేసిన సంగతి తెలిసిందే. హీరోహీరోయిన్లను విమర్శిస్తూ చేసిన వీడియోలను, కామెంట్లను 48 గంటల్లోగా తొలగించాలంటూ డిజిటల్ కంటెంట్ క్రియేటర్స్‌కు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు విజ్ఞప్తి చేశారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై నటి మీనా స్పందించారు. మంచు విష్ణుకు థ్యాంక్స్ చెబుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు.

మా తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన పోస్ట్‌ను షేర్ చేసిన మీనా.. 'తప్పుడు కంటెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తున్న యూట్యూబ్ ఛానళ్లపై యాక్షన్ తీసుకున్న మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా)కు, అధ్యక్షుడు మంచు విష్ణుకు ధన్యవాదాలు. ఇండస్ట్రీ సమగ్రతను కాపాడటంలో మీరు చూపుతోన్న అంకితభావం నిజంగా అభినందనీయం. నటీనటులు ఈ విషయంలో ఎన్నో ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెగెటివ్ కామెంట్స్‌ను ఎదిరించడంలో, మన సంఘాన్ని కాపాడడంలో అందరం కలిసి ముందుకు వెళ్లాలి. ఈ విషయంలో మీరు నిరంతరం మద్దతు ఇస్తారని ఆశిస్తున్నాను. మంచు విష్ణు.. చాలా మంచి పనిచేశారు' అని పేర్కొన్నారు. గతంలో మీనా వ్యక్తిగత విషయాలపై కొన్ని యూట్యూబ్ ఛానళ్లు ఇష్టానుసారంగా వార్తలు రాయగా ఆమె స్వయంగా వాటిని ఖండించారు.

నటులు, వారి కుటుంబసభ్యులే లక్ష్యంగా వ్యక్తిగత విమర్శలు, అసత్య వార్తలను పోస్ట్ చేస్తున్న ఐదు యూట్యూబ్ ఛానల్స్‌ను తొలుత రద్దు చేసిన 'మా'.. తాజాగా మరో 18 ఛానళ్లను రద్దు చేసింది. ట్రోలింగ్ వీడియోలను డిలీట్ చేయకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## సెన్సార్ పనులు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైన 'శివం భజే'




యువ హీరో అశ్విన్ ప్రధాన పాత్రలో అప్సర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న చిత్రం శివం భజే. గంగా ఎంటర్టయిన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాణం జరుపుకున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి U/A సర్టిఫికెట్ మంజూరు చేసింది. ఈ సినిమా రన్ టైమ్ 2 గంటల 6 నిమిషాలు.

న్యూ ఏజ్ కథ, కథనాలతో రూపుదిద్దుకున్న శివం భజే చిత్రం ఆగస్టు 1న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమా పాటలు, ట్రైలర్ కు ఆడియన్స్ నుంచి విశేష స్పందన లభించింది. శివం భజే చిత్రానికి వికాస్ బడిస నేపథ్య సంగీతం అందించారు.

ఇందులో అర్బాజ్ ఖాన్, దిగంగనా సూర్యవంశీ, హైపర్ ఆది, మురళీ శర్మ, సాయి ధీన, బ్రహ్మాజీ, తులసి, దేవి ప్రసాద్, అయ్యప్ప శర్మ, షకలక శంకర్, కాశీవిశ్వనా, ఇనాయా సుల్తానా తదితరులు ఇతర పాత్రలు పోషించారు.

## 25 ఏళ్ల 'రాజకుమారుడు'..



మహేశ్‌బాబు పరిచయం అక్కర్లేని పేరు. కృష్ణ తనయుడిగా ఇండస్ట్రీకి పరిచయమైనా తనదైన మార్క్‌తో సినిమాలు చేస్తూ తెలుగు చిత్ర పరిశ్రమలోని అగ్ర కథానాయకుల్లో ఒకరిగా 'సూపర్‌స్టార్'గా వెలుగొందుతున్నారు. కథానాయకుడిగా ఆయన నటించిన తొలి చిత్రం 'రాజకుమారుడు' 25 వసంతాలను పూర్తి చేసుకుంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు రూపొందించిన ఈ చిత్రం జులై 30 1999న విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసింది. మహేశ్, ప్రీతిజింతా కెమిస్ట్రీ, రాఘవేంద్రరావు టేకింగ్, మణిశర్మ పాటలు సినిమాను విజయపథంలో నడిపాయి.

**'యమలీల'తో మిస్సయింది..**

మహేశ్‌బాబు తన తండ్రి కృష్ణతో కలిసి అనేక చిత్రాల్లో బాలనటుడిగా అలరించారు. 'నీడ' మొదలుకొని తొమ్మిది చిత్రాల్లో నటించారు. 1990లో వచ్చిన 'బాలచంద్రుడు' తర్వాత మహేశ్ చదువుపై దృష్టి పెట్టడంతో మళ్లీ సినిమాలు చేయలేదు. ఈ క్రమంలో 'యమలీల' కథను ఎస్వీ కృష్ణారెడ్డి వినిపించారు. కృష్ణకు కూడా నచ్చడంతో రెండు మూడేళ్లు ఆగమని చెప్పారు. అయితే, ఆలస్యమవుతూ ఉండటంతో అలీ హీరోగా ఆ మూవీ రావడం, సూపర్‌హిట్ కావడం జరిగిపోయాయి.

**ఆ బాధ్యత వైజయంతీ మూవీస్‌కు..**

మహేశ్‌బాబును హీరోగా వెండితెరకు పరిచయం చేద్దామనుకున్న కృష్ణ వరుసగా కథలు వినడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో పరుచూరి బ్రదర్స్ చెప్పిన కథ ఆయనకు బాగా నచ్చింది. సామాన్య కథను సైతం తన టేకింగ్‌తో అద్భుతంగా మార్చగల దర్శకుడు రాఘవేంద్రరావు. కృష్ణకు కూడా మంచి విజయాలను అందించారు. దీంతో మహేశ్ తొలి చిత్రానికి దర్శకత్వం వహించే బాధ్యతను ఆయనకు అప్పగించారు. పద్మాలయా బ్యానర్‌పై అనేక విజయవంతమైన చిత్రాలను కృష్ణ నిర్మించారు. అయితే, మహేశ్ తొలి చిత్రాన్ని నిర్మించే బాధ్యతను వైజయంతీ మూవీస్‌కు అప్పగించారు. ఎందుకంటే, దర్శకుడి విజన్, కథకు కావాల్సిన రిచ్‌నెస్ కోసం ఏమాత్రం వెనుకాడకుండా ఖర్చు చేసే సంస్థ వైజయంతీ మూవీస్. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే కృష్ణ ఈ నిర్ణయం తీసుకున్నారు. ముహూర్త సన్నివేశానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్లాప్‌నివ్వడం గమనార్హం.

**సింపుల్ కథ..**

సెలవుల్లో సరదాగా గడిపేందుకు స్నేహితులతో కలిసి ఖండాలా వెళ్తాడు రాజా (మహేశ్‌బాబు). అక్కడే రాణి (ప్రీతి జింతా)ను చూసి ప్రేమలో పడతాడు. మొదట గిల్లికజ్జాలతో మొదలైన వీరి పరిచయం తర్వాత ప్రేమగా మారతుంది. వీరిద్దరూ ప్రేమించుకున్న విషయం రాజా మావయ్య ధనుంజయ (ప్రకాశ్‌రాజ్)కు తెలుస్తుంది. అయితే, రాజాకు అతడి లక్ష్యం గురించి చెబుతూ అతని తల్లిదండ్రులు, కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని ధనుంజయ వెల్లడిస్తాడు. దీంతో రాణిపై ఉన్న ప్రేమను చంపుకొని ఊరికి వెళ్తాడు. అక్కడ తాను పెళ్లి చేసుకోవాల్సిన అమ్మాయి కూడా రాణియే కావడంతో ఆనందపడతాడు. ఆ తర్వాత తన తండ్రికి జరిగిన అన్యాయానికి రాజా ఎలా ప్రతీకారం తీర్చుకున్నాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లు ఏంటి? వాటిని ఎలా అధిగమించాడు? అన్నది మూవీ. కథ సింపుల్‌గా ఉన్నా, రాఘవేంద్రరావు తనదైన మార్క్ టేకింగ్‌తో ప్రేక్షకులను అలరించేలా మూవీని తీర్చిదిద్దారు.

**మహేశ్‌కు ఫస్ట్ హిట్..**

జులై 30, 1999న 78 ప్రింట్‌లతో 116 స్క్రీన్‌లలో 'రాజకుమారుడు' విడుదలైంది. నెమ్మదిగా పాజిటివ్ టాక్ తెచ్చుకుని, 100 రోజులు విజయవంతగా ప్రదర్శితమైంది. ఈ సినిమాతోనే మహేశ్‌కు 'ప్రిన్స్' అనే ట్యాగ్ ఇచ్చారు. మహేశ్‌బాబు నటన, కామెడీ టైమింగ్, యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టాడు. ఇక ప్రీతిజింటా అందాలు, మణిశర్మ సంగీతం సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చాయి. కథానాయకుడిగా తొలి చిత్రంతోనే మహేశ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేశారు. 44 కేంద్రాల్లో 100 రోజులు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫుల్ రన్‌లో దాదాపు రూ.10కోట్లు వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు లెక్కకట్టాయి. హిందీలో ప్రిన్స్ నెం.1, తమిళ్‌లో 'కాదల్ వెన్నిలా' పేరుతో రీమేక్ చేశారు. కుటుంబసమేతంగా చూడదగిన చిత్రంగా నంది అవార్డు లభించింది. ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు అవార్డు అందుకున్నారు.

**ఆ సన్నివేశం చేయనన్న మహేశ్**

దర్శకుడు రాఘవేంద్రరావును చిన్నప్పటినుంచి 'మావయ్య' అని పిలవడం మహేశ్‌కు అలవాటు. సినిమా షూటింగ్ సమయంలోనూ అలాగే పిలిచేవారట. ఇక ఈ చిత్రంలో ప్రీతిజింతాతో ఓ ముద్దు సన్నివేశం లాంటిది ప్లాన్ చేశారు రాఘవేంద్రరావు. ఒక కూల్‌డ్రింక్ బాటిల్ తీసుకొచ్చి, అందులో ఒక స్ట్రా వేసి ప్రీతి జింతాకు ఇచ్చారు. ఆమె తాగిన తర్వాత ఆ స్ట్రాతోనే మహేశ్ తాగాలంటూ సన్నివేశాన్ని మహేశ్‌కు చెప్పారు. ఇది వినగానే 'నేను చేయను మావయ్య.. కావాలంటే నువ్వు చేసుకో' అంటూ అక్కడినుంచి వెళ్లిపోయారట మహేశ్. ఓ సందర్భంలో ఈ విషయాన్ని చెబుతూ తెగ నవ్వేశారు రాఘవేంద్రరావు.

## 'కన్నప్ప' మూవీ నుంచి మధుబాల లుక్ రిలీజ్!



హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో దిగ్గజ నటులు భాగస్వామ్యం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌లో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, అక్షయ్ కుమార్, బ్రహ్మానందం, మధుబాల వంటి వారు నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి బయటకొస్తున్న ఒక్కో అప్ డేట్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది.

ఈ క్రమంలోనే తాజాగా 'కన్నప్ప' సినిమా నుంచి మధుబాల లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. చెంచుల వీరత్వాన్ని తెలిపేలా ఉన్న ఈ లుక్ ఆకట్టుకుంటోంది. ఈ మేరకు పోస్టర్ పై రాసిన పదాలు వీరనారి తెగువను తెలుపుతున్నాయి. తాజాగా వదిలిన ఈ పోస్టర్ సినిమాపై ఉన్న ఆసక్తిని రెట్టింపు చేసింది. అనేక మంది పాన్ ఇండియా స్టార్స్ ఉండటం వల్ల అందరి దృష్టి ఈ ప్రాజెక్ట్ మీద పడింది.

'కన్నప్ప' సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ధైర్యవంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా మలుస్తున్నారు. కన్నప్ప అచంచలమైన విశ్వాసం తరతరాలుగా అందరికీ స్ఫూర్తినిస్తూ ఉంది. ఎంతో అంకితభావంతో విష్ణు మంచు ఈ పాత్రను పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్ చివరిదశకు చేరుకుంది.

## యాక్షన్ ఫాంటసీ సిరీస్‌ను ప్రకటించిన రాజ్ అండ్ డీకే..




ప్రముఖ బాలీవుడ్ దర్శకులు రాజ్ అండ్ డీకే కొత్త సిరీస్‌ను ప్రకటించారు. 'రక్త్ బ్రహ్మాండ్' పేరుతో ఓ ఆసక్తికర పోస్టర్‌ను విడుదల చేశారు. 'ది బ్లడీ కింగ్‌డమ్' అనేది దీని ఉపశీర్షిక. రాజ్ డీకే నుంచి రానున్న మొదటి యాక్షన్ వెబ్ సిరీస్ కావడంతో ఆసక్తి నెలకొంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. దర్శకుడు అనిల్ బర్వే ఈ ప్రాజెక్ట్‌లో భాగం కానున్నారు. పోస్టర్ ఆధారంగా చూస్తే ఈ సిరీస్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. చిత్రీకరణ ప్రారంభమైనట్లు టీమ్ పేర్కొంది. త్వరలోనే నటీనటులకు సంబంధించిన వివరాలు తెలుపనున్నారు.

రాజ్-డీకే నుంచి రానున్న ఓ ప్రాజెక్ట్‌లో సమంత నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్నాయి. మరి ఆ ప్రాజెక్ట్ ఇదేనా.. ఇందులో సమంత నటిస్తారా లేదా అనేది తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. 'మీర్జాపూర్' ఫేమ్ అలీ ఫజల్ ప్రధాన పాత్రలో కనిపించనున్నట్లు కూడా వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు రాజ్-డీకే దర్శకత్వంలో తెరకెక్కిన 'సిటడెల్: హనీ-బన్నీ' తెలుగు వెర్షన్ త్వరలోనే విడుదల కానుంది. వరుణ్‌ధావన్, సమంత జంటగా నటించిన ఈ సిరీస్ త్వరలోనే అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని శివాజీ పాలెం ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం దుర్గా కుమారి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం శివాజీ పాలెం ప్రాదమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్ ఆదేశానుసారం గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించండి అని కోరారు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా , బోద, మెదడు వాపు వ్యాధులను అరికడదాం అన్నారు. అనాఫిలస్, క్యూలెక్స్, ఎడిస్ ఆడ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, మెదడువాపు, బోద వ్యాధులు ప్రబలుతాయి అన్నారు. వీటి నివారణకు దోమలు పుట్టకుండా కృషి చెయ్యాలి అన్నారు. మూడు రోజులకు మించి ఎక్కడా మంచి నీళ్ళు నిల్వ ఉండకుండా చూడాలి అని కోరారు. పక్షులు, జంతువులు కోసం నీరు పెట్టె పాత్రలను మూడు రోజులకు ఒకసారి శుభ్రపరిచాలని కోరారు. ఎయిర్ కూలర్, ఫ్రిజ్ నుండి వచ్చే నీళ్ళు ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. పాత టైర్లు, తాగి పడవేసె కొబ్బరి బొండాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి అన్నారు.

ఉపాధ్యాయురాలు ఉమా గాంధీ మాట్లాడుతూ దోమల నివారణకు విస్తృతంగా ప్రచారం చెయ్యాలి అని కోరారు. వర్షాల వల్ల నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వాలంటీర్ రవి తేజ, పలువురు విద్యార్థులు మాట్లాడారు.

# కాంగ్రెస్ పాలన లో రాహుల్ గాంధీ దేశ ప్రధాని మన్మోహను కీలు బొమ్మ చేశారు. జివిఎల్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాంగ్రెస్ పాలన లో రాహుల్ గాంధీ దేశ ప్రధాని మన్మోహను కీలు బొమ్మ చేశారు.

అలాంటి రాహుల్ గాంధీ ఇప్పుడు మోదీ కోసం బిజెపి కోసం విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది.

తమిళ నాడు తో సమానంగా అత్యధిక ఆర్థిక చేయత కేంద్రం నుంచి ఏపీ జరిగింది.

రాష్ట్ర ఆర్థిక స్థితి ముఖ్య మంత్రి చంద్రబాబు విడుదల చేసిన శ్వేత పత్రం లో లాగే కఠినంగా గా ఉంది. వికసిత భారత్ , వికసిత ఆంధ్రకు కేంద్ర సహకారం అందిస్తోంది. ప్రతి పక్ష హోదా అనేది చట్ట ప్రకారం వచ్చే హక్కు . రాజ్యాంగ బద్ధంగా వచ్చేది. పది శాతం లేని సీట్లు లేని వారు ప్రతి పక్ష హోదా అడగడం సరికాదు. ఐనా ప్రజల సమస్యలు పై పోరాటం చెయ్యడానికి హోదా ఉండాలా.. స్టీల్ ప్లాంట్ స్పందించిన జి వి ఎల్ రెండు వారాల క్రితం కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ మంత్రి పరిశీలించారు. మార్చి నెలలో హై పవర్ కమిటీ పర్యటించి,ఒక నివేదిక ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ జరగదు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్ర అన్ని విధాల సహకారం అందిస్తుంది. సుమారు 3100 కొట్లు పెట్టు బడులు పెట్టేలా చేయాలని కోరుతున్నాం. రాయబరేలి ఉన్న ప్లాంట్ రైల్వే కి అప్పగించారు. ఎన్ఎండిసి కొన్ని ఆస్తులు ఇచ్చి 1100కొట్లుబవచ్చేల చేయాలని ఆలోచన జరుగుతోంది. స్టీల్ ప్లాంట్ కు వర్కింగ్ క్యాపిటల్ సమస్య ఉంది.

ఆ సమస్య తీరితే మూడో బ్లాస్ట్ ఫర్నేస్ కూడా పని మొదలు పెడుతుంది.

**తన పై వచ్చిన ఆరోపణలు కొట్టి వేసిన జి వి ఎల్ ..**

తాను రాజకీయంగా, వ్యక్తిగతంగా, ఎవ్వరు నుంచి ఏ నగదు పొందలేదని స్పష్టం చేసిన జివియల్.

# సోనూసూద్ జన్మదినం సందర్భంగా అనకాపల్లిలో భారీ కటౌట్




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ నటుడు సంఘ సేవకుడు సోను సూద్ జన్మదినోత్సవం సందర్భంగా అనకాపల్లిలో స్థానిక సుంకరమెట్టు జంక్షన్ వద్ద భారీ కటౌట్ ను ఏర్పాటు చేశారు. గవరపాలెం కనకదుర్గమ్మ ఆలయ నిర్వాహకులు భవ్య శ్రీ డెవలపర్స్ అధినేత కాండ్రేగుల నాయుడు ఈ కటౌట్ ను ఏర్పాటు చేశారు. గత ఏడాది కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు పీవీ రమణ, నాయుడు ఆహ్వానం మేరకు దసరా నవరాత్రి మహోత్సవాల సందర్భంగా జరిగిన అత్యంత భారీ ఊరేగింపు కార్యక్రమంలో సోను సూద్ ముఖ్యఅతిథిగా హాజరై ఊరేగింపును ప్రారంభించారు. కరోనా కష్టకాలంలో కరోనాకు కూడా భయపడకుండా స్వగ్రామాలకు వెళ్లలేక ఇతర రాష్ట్రాల్లో ఇబ్బందులు పడుతున్న అనేక మందిని తన సొంత ఖర్చులతో స్వగ్రామాలకు చేర్చిన సహృదయుడు సంఘ సేవకుడు సోనుసూద్ అంతేగాక తన తల్లిదండ్రుల పేరున ఒక ట్రస్టు ఏర్పాటు చేసి ఎందరో అభాగ్యులకు తన ఆపన్న హస్తాన్ని అందిస్తున్న మహోన్నత వ్యక్తిగా పేరుగాంచారు.

## ఆగష్టు 1 న పింఛన్లు పంపిణికి చర్యలు - ఎంపీడీఓ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం లో పింఛన్ దారులకు ఆగష్టు 1 న పింఛన్లు పంపిణీకి చర్యలు చేపట్టినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి తెలిపారు. స్థానికం గా మంగళవారం విడుదల చేసినపత్రిక ప్రకటన లో ఆమె పేర్కొంటూ మండలం లో మొత్తం 6161మంది పింఛన్ దారులకు 2కోట్ల 55లక్షల 28 వేల 500రూపాయిల మేర పంపిణీ చేయనున్నామని, పింఛనలను గ్రామ సచివాలయాల సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు నేరుగా పింఛన్ దారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లు అందజేయనున్నారని ఆ రోజు ఉదయం 6 గంటలనుండి పింఛన్లు పంపిణీ చేసి 99 శాతం మేర పూర్తి చేయాలని వారికి సూచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు.

# డైట్ లో ఇంజనీరింగ్ మొదట సంవత్సర విద్యారుదులు కు ఓరియంటేషన్ ప్రోగ్రామ్






అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డైట్ 2024 యొక్క మొదటి సంవత్సరం క్లాస్‌వర్క్ ప్రారంభోత్సవం, ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ కార్యక్రమం వారి విద్యా ప్రయాణాన్ని ఉత్సాహంగా మరియు నిశ్చితార్థంతో ప్రారంభిస్తూ ఇన్‌స్టిట్యూట్‌కి కొత్త విద్యార్థులను స్వాగతించింది. చైర్మన్ దాడి రత్నాకర్ స్ఫూర్తిదాయకమైన స్వాగత ఉపన్యాసం చేస్తూ, విద్యా నైపుణ్యం, వ్యక్తిగత ఎదుగుదల, సమాజ బాధ్యతలపై సంస్థ నిబద్ధతను నొక్కి చెబుతూ.. క్రమశిక్షణ, అప్పగించిన పనుల పట్ల నిబద్ధత విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయని పేర్కొన్నారు.ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వైకుంట రావు అకడమిక్ విధానాలు, క్యాంపస్ వనరులు మరియు విద్యార్థుల సేవలపై అంతర్దృష్టిని అందించడం ద్వారా తల్లిదండ్రులు , విద్యార్థులకు సమగ్ర ఓరియంటేషన్ సెషన్‌లను అందించారు, విద్యార్థులు వారి అధ్యయనాలకు సంసిద్ధతను నిర్ధారించారు.డీన్ అకడమిక్స్ ఎ.కృష్ణ నాగ్ క్యాంపస్ సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేశారు మరియు లైబ్రరీలు, ప్రయోగశాలలు మరియు వినోద ప్రదేశాలతో సహా కీలక స్థానాలతో విద్యార్థులకు పరిచయం చేశారు.ఓపెన్ ఫోరమ్‌లు విద్యార్థులకు ప్రశ్నలు అడగడానికి మరియు అధ్యాపకులు మరియు పరిపాలన నుండి విలువైన సలహాలను స్వీకరించడానికి అవకాశాన్ని అందించాయి.

బేసిక్ సైన్సెస్ మరియు హ్యూమానిటీస్ యొక్క హెచ్ ఓ డి డాక్టర్ పి పవిత్ర ఈ ప్రోగ్రామ్‌కు మంచి ఆదరణ లభించిందని, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల నుండి సానుకూల స్పందన లభించిందని పేర్కొంది. ఆమె కూడా ఉటంకిస్తూ "మా లక్ష్యం కాలేజ్ జీవితంలోకి వీలైనంత సాఫీగా మారడం. మా కొత్త విద్యార్థులు చూపించిన నిశ్చితార్థం మరియు ఉత్సాహంతో మేము థ్రిల్ అయ్యాము.స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ అనేది విద్యార్థులందరికీ సహాయక మరియు స్వాగతించే వాతావరణాన్ని సృష్టించడానికి డైట్ యొక్క అంకితభావానికి నిదర్శనం. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్నందున, విద్యాపరమైన అనుభవాన్ని సుసంపన్నం చేయడానికి మరియు వ్యక్తిగత మరియు విద్యాపరమైన వృద్ధిని పెంపొందించడానికి సంస్థ కట్టుబడి ఉందని విభాగాల అధిపతులు తెలియజేసారు.

# చట్టబద్ధ దత్తతల్ని మాత్రమే ప్రోత్సహించండి: బాలల హక్కుల పరిరక్షణ కమిషన్




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చట్టబద్ధ దత్తతల్ని మాత్రమే ప్రోత్సహించేందుకు యావత్ సమాజం పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు గొండు సీతారాంలు అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,కింగ్ జార్జి ఆసుపత్రిలు సంయుక్తంగా మంగళవారం కెజిహెచ్ ఎథిక్స్ గ్యాలరీలో అనధికార దత్తతలు,చట్టప్రకారం చర్యలు పేరిట గైనకాలజీ,పిల్లల విభాగం వైద్యులు, నర్సింగ్, సెక్యూరిటీ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు గొండు సీతారాం, సి డబ్లూసి చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్. రాధ,ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ పి.శివానంద,జిల్లా ఐసిడిఎస్ ప్రొజెక్ట్ ఆఫీసర్ జయదేవి,ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్.శ్రీనివాస్ కుమార్, ఆసుపత్రి సి.ఎస్.ఆర్.ఎం.ఓ.డాక్టర్ ధవళ భాస్కర్ రావుల చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది,అనంతరం జిల్లా బాలల సంరక్షణ విభాగం,కేంద్ర ప్రభుత్వం రూపొందించిన అధికారిక దత్తతలపై ఐసిడిఎస్ ప్రొజెక్ట్ డైరెక్టర్ జయదేవి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు.

అనంతరం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేసలి అప్పారావు,గొండు సీతారాం లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆసుపత్రుల్లో చంటి పిల్లలను దత్తతకు ఇస్తారన్న అపోహ నేటికీ బలంగా ఉండడం దురదృష్టకరమని అన్నారు,ఈ అపోహలను రూపుమాపేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన ఆసుపత్రుల్లో కారా మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులు,చట్టాలపై,వివిధ శిక్షలు,అపరాధ రుసుములపై వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహనా కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు.

అలాగే తమ కమిషన్ కు రాష్ట్ర వ్యాప్తంగా అందుతున్న ఫిర్యాదులకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ ప్రసూతి,పిల్లల వార్డుల్లో నిత్యం సిసి కెమెరాలు పనిచేసేలా చర్యలు, సెక్యూరిటీ సిబ్బంది నిర్విరామ డేగ కళ్ళతో పిల్లలు ఎట్టిపరిస్థితుల్లోనూ అపహరణకు గురికాకుండా విధులు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు,ఇప్పటికే వీటిపై రాష్ట్ర ప్రభుత్వానికి తమ కమిషన్ నుండి వివిధ సూచనలు,సలహాలు చేసినట్టు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను అనుసరించి అధికారిక దత్తతలకు ఏడు దశలను ఏర్పాటు చేసినందున వాటిపై దృష్టిని కేంద్రీకరించే విధంగా పిల్లలను దత్తత తీసుకునేందుకు ఆసక్తి కనపర్చే తల్లిదండ్రు లకు తర్ఫీదునిచ్చేలా ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది చేయూత నందించాలని సూచించారు,అలాగే ఆసుపత్రిలో ప్రసవించిన తరువాత బిడ్డను వద్దనుకునే వారు చెత్త కుప్పల్లోనూ,మురికి కాల్వల్లో పడవేయకుండా ప్రభుత్వ వ్యవస్థలైన 1098,181,100 కు కాల్ చేసి అప్పగిస్తే వారికి ప్రభుత్వం తరపున బంగారు భవిష్యత్ ను అందించిన వారౌతారన్న సమాచారంపైన,చట్ట వ్యతిరేక దత్తతలుపైన విరివిగా ప్రచారం చేసే బాధ్యత,అవగాహనా కార్యక్రమాలు చేపట్టేలా వైద్యులు,సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు,అధికారిక దత్తతను స్వీకరించాలనుకునే వారు www.Cara.nic.in వెబ్సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు,మిగతా అనధికార స్వీకరణ పద్ధతులు వల్ల అటువంటి వ్యక్తులు జైలు పాలు కావడమే కాకుండా వారి జీవితాలు ఛిద్రంగా మారుతాయని అన్నారు,అనంతరం జిల్లా బాలల సంరక్షణ విభాగం,శిశు గృహ సిబ్బంది రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా కారా చట్టంపై,అనధికార దత్తతలు,చట్ట ప్రకార పరిణామాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సంధ్యాదేవి, పిడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ చక్రవర్తి, గ్రేడ్ 1 నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి పద్మ, సెక్యూరిటీ సిబ్బంది, శానిటేషన్, పారా మెడికల్ సిబ్బంది, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా బాలల సంరక్షణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీల నిర్మాణపు పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లను అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నదని, నగరంలో అన్న క్యాంటీన్ల నిర్మాణపు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన 3వ జోన్ పరిధిలోని రామా టాకీస్ ఐ హాస్పిటల్ సమీపంలో, ఎంవిపి రైతు బజార్ వద్ద , చిన్న వాల్తేర్ చాతి హాస్పిటల్ సమీపంలో "అన్న క్యాంటీన్ "ల పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ల నిర్మాణపు పనులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్నా క్యాంటీన్ల లో విద్యుత్తు సౌకర్యం, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, ప్రజలు భోజనం చేసేందుకు వీలుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా టేబుల్స్ ఏర్పాటు చేయాలని, అన్నా క్యాంటీన్ ఆవరణలో ఆకర్షణీయమైన మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అన్నా క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రంగసాయి నాటక సంఘం 14 వ వార్షికోత్స వేడుకల్లో తనికెళ్ల భరణి కి జీవన సాఫల్య పురస్కార ప్రదానం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నాటక రంగ ప్రోత్సాహమే లక్ష్యంగా 2010 ఆగస్టు 1న ప్రారంభమైన రంగసాయి నాటక సంఘం ఈ 14 సంవత్సరాల ప్రయాణంలో నాటక రంగానికి ఎనలేని సేవలు అందించింది. ఎన్నో ప్రయోగాత్మక నాటకాలు నాటికలు, నటశిక్షణా శిబిరాలు, పుస్తకావిష్కరణలు, సురభి పౌరాణిక పద్య నాటకాలు ఇలా ఎన్నో నిర్వహించిన రంగసాయి నాటక సంఘం నేడు 14వ వార్షికోత్సవ వేడుకలకు సమాయత్తమయింది. ఆగస్టు 1 గురువారం సాయంత్రం 6 గంటలకు కళాభారతి ఆడిటోరియం, విశాఖపట్నం నందు ఈ వేడుకలు జరుగుతాయి. ఈ పరంపరలో వెండి తెరకే ఆభరణంగా వెలుగొందుతున్న రంగస్థల నటులు, రచయిత, దర్శకులు, మాన్యశ్రీ తనికెళ్ల భరణికి "రంగసాయి జీవన సాఫల్య పురస్కారాన్ని" అందజేస్తున్నాము. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రంగస్థల ప్రముఖులను మరో ఐదుగురిని ఎంపిక చేసి రంగసాయి థియేటర్ అవార్డును ఈ సంవత్సరం నుండి ప్రవేశపెట్టింది. ఈ తొలి పురస్కారాలను ప్రముఖ దర్శకుడు ఎస్.ఎం. భాషా, యువ నటుడు వి. సతీష్ కుమార్, నాటక ప్రోత్సాహకులు పరిషత్తు నిర్వహకులు బుద్ధాల వెంకట రామారావు, పౌరాణిక రంగస్థల నటీమణి శ్రీమతి కె. మంగాదేవి, అతిపిన్న వయసు నుండి పౌరాణిక పాత్రలను ధరించి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొంది ప్రభుత్వ నంది పురస్కారాన్ని అందుకున్న చిరంజీవి బగాది రితిష్ చంద్ లకు ఈ అవార్డును ఇవ్వనుంది. అలాగే మరొక ప్రయోగంగా పది సంవత్సరాల లోపు బాల బాలికల చే "సంక్షిప్త భారతం" అను పౌరాణిక ఏకపాత్రల ఏకాంకికను ప్రదర్శింపజేస్తున్నాం. ఈనాటిక రచన : సీనియర్ జర్నలిస్ట్ కళాసరిత్సాగరం అయల సోమయాజుల జోగారావు, దర్శకత్వం : శ్రీమతి గంటి సీతామహాలక్ష్మి, పర్యవేక్షణ నవరస మూర్తి వ్యవహరిస్తున్నారు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు కావున విశాఖ నగర ప్రజలు, నాటక సినీ అభిమానులు విరివిగా విచ్చేసి కార్యక్రమం విజయానికి చేయూత అందించవలసిందిగా నిర్వాహకులు బాదంగీర్ సాయి, ఎన్.ఎస్.ఆర్. తెలియజేసారు. మీడియా సమావేశంలో శ్రీమతి శివజ్యోతి, రవి బ్రహ్మ, నవరసమూర్తి పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.